


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

ఆదివారం 02 నవంబర్ 2025

పేజీలు - 08


# దేశ సమైక్యత.. సంస్కృతిని.. కాపాడాలి!




- యోగివేమన యూనివర్శిటీ విద్యార్థులతో ముచ్చటించిన మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు
- యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలి..
- విద్యా వికాశంతో పాటు మానసిక వికాసంపై దృష్టి పెట్టాలి
- సమాజంలో స్నేహ భావాన్ని పెంపొందించాలి

వైవియూ పెండ్లిమర్రి - మేజర్‌న్యూస్

దేశ సమైఖ్యతకు, అభివృద్ధికి, దేశ విలువలను కాపాడడంలో నేటి యువత కీలక పాత్ర పోషించాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు విద్యార్థులకు సూచించారు.

2 పేజీలో

## వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి మహోత్సవములు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: భూత భవిష్యత్తు వర్తమానం కాలజ్ఞానం రచించిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి జయంతి మహెూత్సవాలు దేవదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ రామచంద్ర మోహన్ ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమైనట్లు మఠం మేనేజర్ ..మిగతా 2పేజీలో

## శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి



2లో

## ఉపాధి బోగస్‌కు చెక్



- అమలులోకి వచ్చిన ఉపాధి హామీ పథకంలో ఈకేవైసీ
- జిల్లాలో నేటికీ 77.5 శాతం మాత్రమే పూర్తి
- 74,603 మంది ఈకేవైసీకి దూరం
- అందుబాటులో లేరని చెబుతున్న అధికారులు
- ఈకేవైసీ పూర్తయిన వారికే ఉపాధి
- కేంద్రాన్ని మరికొంత గడువు కోరనున్న రాష్ట్ర ప్రభుత్వం..

కడప - మేజర్‌న్యూస్

దేశవ్యాప్తంగా బోగస్ మస్టర్లకు చెక్ పెట్టేందుకు జాబ్ కార్డులలో నమోదై ఉన్న కూలీలందరికీ ఈకేవైసీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇది పూర్తయితే పనికి వాస్తవంగా హాజరైన కూలీల వేలిముద్ర లేదా కంటి పాపలు (ఐరిష్) ఆధారంగా మస్టర్ వేస్తారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ప్రక్రియ జిల్లాలో ముందుకు సాగడం లేదు. క్షేత్రస్థాయిలో ఈ పథకం అమలులో కీలకంగా పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు, వారిని పర్యవేక్షించే మండల స్థాయి సిబ్బంది పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లాలో ఉపాధి పథకానికి సంబంధించి సుమారు 3,18,883 లక్షల జాబ్ కార్డులు ఉండగా వాటి పరిధిలో ఉన్న 4,21,166 మంది కూలీలకు ఈకేవైసీ చేయాల్సి ఉంది. నవంబర్ 1లోపు ఇది పూర్తి చేసి కొత్త మస్టర్ ప్రకారం ఉపాధి కల్పించాలని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కానీ గడువు ముగిసినా జిల్లాలో ఈకేవైసీ పూర్తి కాలేదు. 77.5 శాతం మాత్రమే జిల్లాలో పూర్తి చేసినట్లు స్పష్టంగా తెలుస్తోంది.

మిగతా 2పేజీలో

## ఆదర్శ్ రాజేంద్రన్ జిఎన్ఎస్ఎస్, కడప స్పెషల్ కలెక్టర్‌గా బాధ్యలు



కడపప్రతినిధి-మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జీఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ గా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ..మిగతా 2పేజీలో

## వైద్య విద్య ప్రైవేటీకరణను సంతకాలతో వ్యతిరేకించాలి

3 పేజీలో

# బోగస్‌కు చెక్ పెట్టేందుకే..

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి హామీ పథకం అమలులో దేశవ్యాప్తంగా పెద్దఎత్తున అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. చాలాచోట్ల కూలీలు పనులకు రాకపోయినా వచ్చినట్లు చూపుతున్నారు. కొన్నిచోట్ల చనిపోయిన వారి పేర్లు, విదేశాల్లో, దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగ వ్యాపారాలు చేసుకుంటున్న వారి పేర్లతో మస్టర్లు వేస్తున్నారు. ఇలా క్షేత్ర స్థాయి సిబ్బంది, స్థానిక అధికార పార్టీ నేతలు ఆయా మొత్తాలను స్వాహా చేస్తున్నారు. మన జిల్లాలోనూ ఇలాంటి పరిస్థితి అధికంగానే ఉంది. వందల కార్డులు బోగస్ ఉన్నాయని స్వయంగా స్థానిక సంస్థల ప్రతినిధులే అధికారుల దృష్టికి తెచ్చినా ఫలితం లేకపోయింది. ఈ క్రమంలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం ఈకేవైసీ అమలు చేయాలని నిర్ణయించింది. దీనికి రెండు నెలలు గడువు ఇచ్చింది. నవంబరు 1 నుంచి ఈకేవైసీ చేయించుకున్న వారికి మాత్రమే పనులు కల్పించాలని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. దీంతో జిల్లా అధికారులు కూడా ఉరుకులు పరుగులు పెట్టారు. కానీ 77 శాతం వద్దే ఆగిపోయారు. నూరు శాతం సాధించలేకపోయారు. జిల్లాలోని 35 మండలాలను 5 క్లస్టర్లుగా విభజించి 2,30,030 జాబ్‌కార్డులు జారీ చేశారు. 4,21,166 మంది కార్మికులు ఉపాధి కోసం నమోదు చేయించకున్నారు. అందులో 1,88,923 కుటుంబాలలోని 3,18,883 మంది యాక్టివ్‌గా ఉంటు ఉపాధి హామీ ద్వారా లబ్దిపొందుతున్నారు. అయితే కేంద్రం ఇచ్చిన గడువులోపు కేవలం 2,44,280 మందికి మాత్రమే ఈకేవైసీ పూర్తి చేసినట్లు తెలుస్తోంది. అంటే 74,603 మందిని యాప్‌లో నమోదు చేయలేదని తెలుస్తోంది. ఇందులో ప్రొద్దుటూరు 6,227 మంది, పులివెందుల 2,342, వేంపల్లె 5,900, గోపవరం 4,362, బి.కోడూరు 6,332, బద్వేలు 5,561, కొండాపురం 3,810, అట్లూరు 5,200, ఒంటిమిట్ట 4,454, ఎర్రగుంట్ల 5,172 మంది నమోదైనట్లు సమాచారం. మిగిలిన వాటిపై అధికారులు దృష్టి పెట్టి ఈకేవైసీ పూర్తి చేయించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 77.5 శాతం పూర్తయింది.

**ఈకేవైసీ పూర్తయితే ఉపాధి..**

ఉపాధి లబ్ధిపొందేందుకు కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్క కూలీకి ఈకేవైసీ పూర్తి చేయాల్సిందే. నవంబర్ 1 నుంచి కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. కేవైసీ పూర్తి కాని వారికి ఉపాధి కల్పించవద్దని కేంద్రం స్పష్టం చేసింది. అయితే జిల్లాలో పూర్తిస్థాయిలో ఈకేవైసీ కాలేదు. ఇంకా 74,603 మంది ఈకేవైసీకి దూరంగా ఉన్నారు. వీరంతా అందుబాటులో లేరని అధికారులు చెబుతున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మరికొంత గడువు కోరనున్నట్లు తెలుస్తోంది.

## బిజెపి నాయకుడు సతీష్ రెడ్డి కార్తీక వనభోజనాలకు 100 బస్తాల బియ్యం అందజేత




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా అనంతగిరి నందు కార్తీక మాస హిందూ వనభోజనాలను ఓంకార క్షేత్రంలో ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హిందూ వనభోజన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా ఈ మాసంలో ఓంకార క్షేత్రంలో వనభోజన కార్యక్రమాలను హిందూ బత్తులందరూ వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకుంటారు. ఈ వనభోజన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ని ప్రముఖ స్థానిక బిజెపి సీనియర్ నాయకులు మరియు పద్మావతి ఆసుపత్రి చైర్మన్ పెద్దిరెడ్డి రామ్ సతీష్ రెడ్డి అభినందిస్తూ ఆ కార్యక్రమం నిర్వహణ కోసం భక్తుల భోజన సౌకర్యం కోసం 100 బస్తాల బియ్యం ప్యాకెట్లను వారు వితరణ చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం సహకరించిన పెద్దిరెడ్డి రాం సతీష్ రెడ్డి ని శ్రీ ఓంకార ఆలయ అభివృద్ధి కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతగిరిలోని శ్రీ ఓంకార క్షేత్రంలో నవంబర్ రెండో తేదీ ఆదివారం వైభవంగా జరుగుతుందని ప్రజలందరూ పాల్గొని ఆ శివయ్య అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ వారు ఆహ్వానిస్తున్నారు.

# దేశ సమైక్యతను, సంస్కృతిని కాపాడాలి!

(మొదటి పేజీ తరువాయి)

**రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా..** శనివారం సాయంత్రం యోగివేమన విశ్వవిద్యాలయంలోని నూతన పరిపాలనా భవనంలోని అన్నమయ్య సెనేట్ హాలులో.. ఏర్పాటు చేసిన శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవ వేడుక సభలో మాజీ ఉప రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులకు భారత ఔన్నత్యం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గొప్పదనం, తెలుగు భాష తీయదనం, కడప జిల్లా కళా సాహిత్య విశిష్టతను విద్యార్థులకు వెంకయ్యనాయుడు వివరించారు.
అనంతరం యూనివర్సిటీ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ.. కడపలోని యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థులతో ముచ్చటించడం చాలా సంతోషంగా ఉంది. దేశం బలోపేతం కావాలంటే, యువత తమలో ఉన్న శక్తి సామర్థ్యాలను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకోవడం అత్యవసరం. మన మహనీయులు, ముఖ్యంగా నవభారత నిర్మాత సర్దార్ పటేల్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలి. యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలి. యువత తమ వ్యక్తిత్వాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి, యోగి వేమన బోధనలు మార్గదర్శకాలు. సరళమైన పదాలతో పద్యాల ద్వారా ఆయన బోధించిన జీవిత సత్యాలను ఆకళింపు చేసుకుంటే ఉన్నతమైన వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుందని మాజీ ఉపరాష్ట్రపతి స్పష్టం చేశారు. దేశ సమైఖ్యతకు, దేశ అభివృద్ధికి, దేశ విలువలను కాపాడడంలో.. నేటి యువత కీలక పాత్ర పోషించాలన్నారు. సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించాలని, విద్యా వికాశంతో పాటు యోగా, క్రీడలు, కళలు, సాహిత్యం, మానసిక వికాసంపై దృష్టి సారించాలని హితవు పలికిన వెంకయ్యనాయుడు మన కట్టుబొట్టు, సంస్కృతి సంప్రదాయాలు, వేశాభాషలు, మన యాస..ను కాపాడుకోవడం ముఖ్యమన్నారు.
అందం, చందం, హుందాతనం.. అన్నీ అవసరమే.. వాటితో పాటు మాటతీరు, మర్యాద మనన్నలు, పెద్దలంటే గౌరవం, ఆరోగ్యకరమైన భారతీయ ఆహారపు అలవాట్లను అవలంభించాలని వెంకయ్యనాయుడు సూచించారు. కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయాలి, ప్రతి ఒక్కరూ.. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కొంత సమయాన్ని కేటాయించాలి. ప్రేమనుబంధాలను బలపరుచుకోవాలి, అనురాగం పెంపొందించాలన్నారు. సమాజంలో స్నేహ భావాన్ని పెంపొందించాలి. ఈర్ష్య ద్వేషాలను పక్కన పెట్టి.. ఆప్యాయత, అనురాగాలకు ప్రాధాన్యతనివ్వాలని మాజీ ఉపరాష్ట్రపతి విద్యార్థులకు హితోపదేశం చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, వైసీయూ విసి బెల్లంకొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ పద్మ, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,



కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, యూనివర్సిటీ ఆచార్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్ కడప జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి, శ్రీశైలం దేవస్థానం ఆలయ చైర్మన్ రమేష్ నాయుడు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ రమేష్ నాయుడు, సీనియర్ నాయకులు శశి భూషణ్ రెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు.
మాజీ ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం..
వైయస్సార్ కడప జిల్లా పర్యటనలో భాగంగా శనివారం మ.1.25 గం.లకు కడప విమానాశ్రయం చేరుకున్న మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ రాజశేఖర్, కడప ఆర్డీఓ జాన్ ఎర్విన్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన ఆర్అండ్‌బి అతిథి గృహానికి చేరుకున్న మాజీ ఉప రాష్ట్రపతి కి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు, తదితరులు స్వాగతం పలికారు.



## వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి మహోత్సవములు

(మొదటి పేజీ తరువాయి)



ఈశ్వరయ్య తెలిపారు. సుప్రభాత సేవ ,గోపూజ, హెూమములు, యాగశాల ప్రవేశం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

**తమిళనాడు ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం**

జగద్గురు పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 417 జయంతి మహెూత్సవ సందర్భంగా నేడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నివాస వీధిలో యాదవ సత్రం ఎదురుగా ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి తమిళనాడు అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు జయరామన్, సెక్రెటరీ రవిచంద్రన్, ట్రెజరీ సుందరం లో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి మహెూత్సవాలకు వచ్చే భక్తులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, గత పది సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న హైకోర్టు జడ్జి

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీమతి వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ శనివారం దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని, దర్శించుకునేందుకు వెళ్ళగా గుడి కార్యనిర్వహణ అధికారి పూజారులచేత ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి వారికి తీర్ధ ప్రసాదాలు అందించారు. అక్కడే ఉన్న శివాలయంలోకి వెళ్ళగా ప్రత్యేక ఆహ్వానం పలికే శివునికి ప్రత్యేక పూజలు చేసి వారికి తీర్థప్రసాదాలు అందించారు. శివాలయంలో హైకోర్టు జడ్జి దీపాలు వెలిగించి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆమె వెంట ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ జడ్జి జి రమేష్ కుమార్, మరియు ఇతర జడ్జిలు ప్రవీణ్ కుమార్ , శ్రీమతి ప్రత్యూష , ఈశ్వర్ దేవాంగ, తదితరులు ఉన్నారు.

## ఆదర్శ్ రాజేంద్రన్ జిఎన్ఎస్ఎస్, కడప స్పెషల్ కలెక్టర్‌గా బాధ్యలు

(మొదటి పేజీ తరువాయి)



ఇప్పటి వరకు జిఎన్ఎస్ఎస్ (ఎల్.ఏ.) స్పెషల్ కలెక్టర్ (ఎఫ్.ఏ.సి.)గా విధులు నిర్వహించిన ఎస్. నీలమయ్య రిలీవ్ అవ్వడంతో ఆ స్థానాన్ని అన్నమయ్య జిల్లా జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ కు అదనంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కేటాయించడం జరిగింది. ఆ మేరకు అన్నమయ్య జిల్లా జేసీ ఛాంబర్ లో జిఎన్ఎస్-ఎస్ (ఎల్.ఏ.), కడప స్పెషల్ కలెక్టర్ గా ఆదర్శ్ రాజేంద్రన్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలేరు - నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు పథకంలో భాగంగా అన్ని రకాల భూసే కరణ, పరిహారం, విస్తరణ సంబందిత అన్నిరకాల పరిపాలన వ్యవహారాలను సమర్థవంతంగా పెండింగ్ లేకుండా చర్యలు చేపడతామన్నారు.

# 18 మంది జూదరులు అరెస్ట్

### 6060 రూపాయలు నగదు స్వాధీనం

### ఎస్సై వినోద్ కుమార్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిన్న సింగనపల్లె, గుడిపాడు గ్రామాలలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో ఎస్ఐ వినోద్ కుమార్ తన సిబ్బందితో కలిసి పేకాట శిబిరాల పై దాడి చేయగా 6060 రూపాయల నగదు 18 మందిజూదరులను అరెస్టు చేసినట్లు దువ్వూరు ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు. చిన్న సింగనపల్లె గ్రామానికి చెందిన 7మంది వీరి వద్ద నుంచి 2900 నగదు, గుడిపాడు గ్రామానికి చెందిన 11 మంది జూదరుల వద్ద నుంచి 3160రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ఐ జగదీశ్వరరెడ్డి, ఏ యస్ఐ నాగభూషణం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలవలపై అక్రమ నిర్మాణాలు తొలగింపు



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి డ్రైనేజీ కాలవలపై నిర్మాణాలు చేపట్టిన విషయం దృష్టి సారించిన మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పర్యవేక్షణలో సిబ్బందితో శనివారం నెల్లూరు రోడ్డులో డ్రైనేజ్ పై కట్టిన ఆక్రమిత కట్టడాలు తొలగిస్తున్న మునిసిపల్ సిబ్బంది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు వివరిస్తూ ప్రధాన రహదారులు వెంబడి డ్రైనేజీ కాలువలపై నిర్మాణాలు చేపట్టడంతో మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీ కాలువలను శుభ్రము చేయుటకు తీవ్ర ఇబ్బందులు గురిఅవడంతో తోపాటు డ్రైనేజీ కాలువలు శుభ్రపరచపోవడంతో వర్షాలు వచ్చినప్పుడు మురికి నీరంతా ప్రధాన రహదారిలో వెంబడి ప్రవహిస్తున్నాయని అన్నారు. ఎవరైనా డ్రైనేజీ కాలువలపై నిర్మాణాలు చేపట్టి ఉంటే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేకపోతే మా సిబ్బంది ద్వారా తొలగిస్తామని ఆయన వివరించారు.

## మత్తు పదార్థాల నిషేధంపై వివిధ పోటిలు

### ఎన్ఎస్ఎస్ అధికారి డా.రవికుమార్




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాల నిషేధంపై విద్యార్థులకు వివిధ రకాల పోటిలను నిర్వహించినట్లు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఏఓ, ఎన్ఎస్ఎస్ విభాగం అధికారి డా.రవికుమార్ వెల్లడించారు. శనివారం ప్రత్యేక శిబిరాలు ముగింపు సందర్భంగా ఆయా గ్రామాల్లో డిజిటల్ అవేర్నెస్ వాట్సాప్ ఈ గవర్నెన్స్ ద్వారా వివిధ రకాల పోటిల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, డా.రత్నకుమారి, డా.తిరుపతి రెడ్డి, కోనప్ప, విద్యా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్య ప్రైవేటీకరణను సంతకాలతో వ్యతిరేకించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైద్య విద్య ప్రైవేటీకరణను సంతకాలతో వ్యతిరేకించాలని మాజీ ఎమ్మెల్యే, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మరింత బలం చేకూర్చేందుకు పట్టణంలోని మాస్టర్స్ జూనియర్ కళాశాల ఛైర్మెన్ మునిభాస్కర్ రెడ్డి సహకారంతో కళాశాలలోని విద్యార్థినిలకు అవగాహన కల్పించి, వారి నుండి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్లు, మహిళా విభాగం సభ్యులు, విద్యార్థి విభాగం నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## దువ్వూరు మండలంలో 94% పించన్లు పంపిణీ

### ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలో 94% పింఛన్లను పంపిణీ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి జె.సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో 7182 మంది పింఛన్ల గాను మూడు కోట్ల ఆరు లక్షల 83 వేల రూపాయలు నగదును సచివాలయ సిబ్బందికి అందజేశామన్నారు. శనివారం సాయంత్రానికి 94 శాతం 6752 మందికి పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. మిగతా వారికి రేపు, సోమవారము పంపిణీ చేస్తారని ఎంపీడీవో తెలిపారు. పింఛన్ పంపిణీ కార్యక్రమంలో 130 మంది సచివాలయ సిబ్బంది పింఛను పంపిణీ చేశారని ఆయన తెలిపారు. సంజీవరెడ్డి పల్లె గ్రామంలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీడీవో సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సత్యావాణి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### నియోజకవర్గ ఇంచార్జి పి.నరేన్ రామాంజుల రెడ్డి



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పి.నరేన్ రామాంజుల రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన చెన్నూరు మండలంలోని ఓబుళంపల్లి గ్రామ పరిధిలో రైతులు సాగు చేసిన వరి పంటలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్ కారణంగా నెలకొరిగి తడిసిపోయిందని రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తుపాను దాటికి దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి ఎకరాకు రూ.35 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. ఉచిత పంట బీమా ఎత్తివేత కారణంగా చాలా మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో రాష్ట్ర నాయకులు మాసీమ బాబు, ఎంపీపి చీర్ల సురేష్ యాదవ్, వైసీపీ నాయకులు అర్ఎస్అర్ చిన్నా, సుబ్బారెడ్డి, సొంట్టం నారాయణ రెడ్డి, వారిష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిఎం ఉష శిక్షణ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిఎం ఉష లింగ సమగ్ర సమానుత్త పథకం శిక్షణ తరగతులు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. దాదాపు 15 రోజుల పాటు జరిగే శిక్షణ తరగతుల ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ), విద్యార్థులకు ఉద్యోగ కల్పన తదితర అంశాలపై ప్రతి రోజు రెండు గంటల పాటు వివరించనున్నట్లు తెలిపారు. సమాన హక్కులు, ఆదరాభిమానం అందించడం, సురక్షిత, గౌరవప్రదమైన పని, జీవన వాతావరణం కల్పించడం పిఎం ఉష పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థుల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పాత్ర పట్ల అవగాహన, ఉద్యోగ కల్పన అనే అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఆశక్తి గల విద్యార్థులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొనవచ్చని, మరిన్ని సమాచారం కోసం కళాశాలని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.సతీష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విష్ణు విద్యా మందిర్ స్కూల్‌లో అవినీతి నిరోధక వారోత్సవాలు




**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలేటిపల్లెలోని శ్రీ విష్ణు విద్యా మందిర్ హై స్కూల్‌లో శనివారం అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవినీతి నిరోధక శాఖ సీఐ నరసింహారెడ్డి హాజరై విద్యార్థులతో మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి అవినీతి రహిత పాలన అత్యవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తించాలనీ, చిన్న వయస్సు నుంచే నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ వంటి విలువలను అలవరచుకోవాలని విద్యార్థులను సూచించారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించడంతో పాటు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను వేగవంతం చేయాలి

### ఎంపీడీవో మహబూబ్ బీ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో మహబూబ్ తెలిపారు. ఆమె లింగారెడ్డి పల్లి గ్రామపంచాయతీలో పర్యటించారు ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. వర్షాకాలంలో నీరు కలుషితం కాకుండా, ఎప్పటికప్పుడు పైప్ లైన్స్ సరిచేసుకుంటూ ఉండాలన్నారు. ఎస్ డబ్ల్యూ పిసి వర్కర్ల ద్వారా పనులు చేపించుకోవాలని పంచాయతీ సెక్రెటరీ తెలిపారు. సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు ఉరుసు ఆహ్వానం



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్:** మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును నవంబర్ 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరుగు కడప అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలకు రావలసిందిగా ఆహ్వాన పత్రికను దర్గా శిష్యులు అందించారు . ఈ సందర్భంగా దర్గా ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్న వెంకయ్య నాయుడు మతసామరస్యానికి ప్రత్యేక కడప పెద్ద దర్గా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం అని వెంకయ్య నాయుడు వెల్లడించారు

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

### ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత



**కమలాపురం, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో11/10/25 వ తేదీన హై స్కూల్ లెవెల్లో వ్యాసరచన నిర్వహించడమైనది. అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక గురుకుల పాఠశాలలో ఈరోజు శనివారము గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, తులసమ్మ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సిడిపిఓ, శ్రీలత చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రైజులు ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ వర్కర్లు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును కలిసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ప్రముఖ సాహితీవేత్త "బ్రౌన్ శాస్త్రీ"గా ప్రసిద్ధి చెందిన కీ.శే. డా.జానమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతి సందర్భంగా ఆదివారం జరగనున్న జానమద్ది స్మారక సాహిత్య, గ్రంథాలయ సేవ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొనడానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కడపకు విచ్చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, మహిళా నాయకురాలు పుదుకోట పద్మావతి, జిల్లా కార్యదర్శి అంబికా రాహుల్ కలిసి మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమం

పులివెందుల మేజర్న్యూస్ : పులివెందుల మున్సిపల్ కమిషనర్ డి రాముడు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్. హాఫీజుల్లా తో కలిసి శనివారం మున్సిపల్ కార్యాలయం నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారికి.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వాసులకు సువర్ణక్షరాలతో లిఖించిన రోజు అన్నారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబరు 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్గా మారింది. ప్రతి ఏడాది ఇదే తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా.. గతమెంతో ఘనకీర్తి గలవాడ అని నినదిస్తారు. అమరజీవి పొట్టి శ్రీరాములు మద్రాస్ రాష్ట్రం నుంచి తెలుగు మాట్లాడే ప్రాంతాన్ని వేరుచేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు ఉద్యమించారు. తెలుగువారందరినీ ఏకతాటపైకి తెచ్చి సుదీర్ఘ పోరాటం చేశారు.



నిద్రాహారాలు వదిలి ఆమరణ నిరాహార దీక్షను చేపట్టిన ఆయన 1952 డిసెంబరు 15న స్వరాష్ట్రం కోసం ఆత్మార్పణ చేశారు. ఆయన ఆత్మార్పణం తెలుగు ప్రజల ఉద్యమానికి ఊపిరి పోసింది. ఈ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు మున్సిపల్ రెవెన్యూ అధికారి ముని కుమార్ మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# జనకోటి త్రిక'రణ'శుద్ధి



**పులివెందుల రురల్ మేజర్న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్సార్సీపి చేపట్టిన ప్రజా ఉద్యమం ఊపొందుకుంద్ని వైకాపా మండల అధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం బోడివారిపల్లె గ్రామంలో కోటి సంతకాల సేకరణ శరవేగంగా సాగుతుంద్ని గత ప్రభుత్వంలో వైయస్ జగన్ జిల్లాకు ఒకటి చొప్పున 17 మెడికల్ కళాశాలలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం ఈ 17 నెలల పాలనలో వాటిని నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డార్ను వైద్య విద్యను వ్యాపారం చేయొద్దని,ఇది కేవలం సంతకం కాద్ను కోటి గుండెల నిరసన అంటూ హెచ్చరించార్ను ఈ కార్యక్రమంలో తాలుకా ప్రధాన కార్యదర్శి యాడికి ధశరధ రామిరెడ్డి అంకిరెడ్డి సురేష్ రెడ్డి (చంటి) దాసరి శశికాంత్ రెడ్డి సర్పంచ్ మార్తల గురు మోహన్ రెడ్డి కొప్పల బంగారు మునెయ్య జింకా అశ్వని కుమార్ నాదెండ్ల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయునికి విశేష పూజలు

### ప్రత్యేక అలంకారంలో వీరాంజనేయ స్వామి



**సింహాద్రిపురం మేజర్న్యూస్ :** సింహాద్రి పురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజ నేయ స్వామి ఆలయంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువ జామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శత నామావళి తదితర పూజ కైకర్యాల అనం తరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు మాట్లా డుతూ కార్తీక మాసంలో ఉదయాన్నే చన్నీటి స్నానమాచరించి మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా మంగళవారం శనివారాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

# లయోలా కళాశాల విద్యార్థుల వినూత్న ఆవిష్కరణ

### తడి పొడి చెత్తలను వేరు చేసే పరికరం




**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల లయోలా డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినూత్న ఆవిష్కరణ చేశారు. విద్యార్థులు తడి మరియు పొడి చెత్తలను వేరు చేసే ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. ఈ పరికరం ద్వారా కళాశాల ప్రాంగణంలో తడి, పొడి చెత్తను వేరు చేయడంతో పాటు, పునర్వినియోగం కోసం సరైన విధంగా నిర్వహించుకోవచ్చు. విద్యార్థులు ఈ పరికరాన్ని స్వయంగా డిజైన్ చేసి, తయారు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్. జోజి రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ వాణి , మరియు ఫిజిక్స్ విభాగానికి చెందిన సుజిత విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. వారు ఆవిష్కరణ పర్యావరణ పరిరక్షణలో ఒక కొత్త దిశ చూపుతుందని తెలిపారు.

# అంకాలమ్మ గూడూరు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక



**సింహాద్రిపురం మేజర్న్యూస్ :** సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు జిల్లాపరిషత్ హైస్కూలుకు చెందిన ఇద్దరు విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడాపోటీలలో పాల్గొని తమ ప్రతిభాపాటవాలతో రాష్ట్రస్థాయికీ ఎంపికైనట్లు గూడూరు జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ అరుణ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లాస్థాయిలో అక్టోబర్ 31న, రాయచోటి మాసాపేట జిల్లాపరిషత్ హైస్కూలు క్రీడామైదానంలో 300 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ జిల్లాస్థాయి పోటీలలో బేస్ బాల్ పోటీలలో అండర్ 14 విభాగంలో భానుకుమార్, సాఫ్ట్ బాల్ పోటీలలో అండర్ 17 విభాగంలో అరవిందనాథరెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని, వీరు నవంబర్ నెలలో చిత్తూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడాపోటీలలో పాల్గొంటారని, ఉత్తమ ప్రతిభ కనపరిచిన తమ పాఠశాల విద్యార్థులకు, వీరిని తీర్చిదిద్దిన వ్యాయామోపాధ్యాయురాలు (ఫిజికల్ డైరెక్టర్ ) శిరీషకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నట్లు హెడ్మాస్టర్ పేర్కొన్నారు. అంకాలమ్మ గూడూరు గ్రామానికి చెందిన మట్టిలో మాణిక్యాలైన విద్యార్థులు మంచి క్రీడాస్ఫూర్తితో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల గ్రామ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో విద్యార్థుల అకడమిక్ విభాగంలో గాని, క్రీడలలోగాని ప్రతిభవంతులకు తమ సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుందని వారు తెలిపారు.

# వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్రవతరణ దినోత్సవ వేడుకలు



**బద్వేల్ మేజర్న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బా రావు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా శనివారం అమరజీవిపొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ. తెలుగువారికి.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వాసులకు సువర్ణక్షరాలతో లిఖించిన రోజు అన్నారు ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబరు 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్గా మారింది. ప్రతి ఏడాది ఇదే తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా.. గతమెంతో ఘనకీర్తి గలవాడ అని నినదిస్తారు. అమరజీవి పొట్టి శ్రీరాములు మద్రాస్ రాష్ట్రం నుంచి తెలుగు మాట్లాడే ప్రాంతాన్ని వేరుచేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు ఉద్యమించారు. తెలుగువారందరినీ ఏకతాటపైకి తెచ్చి సుదీర్ఘ పోరాటం చేశారు. నిద్రాహారాలు వదిలి ఆమరణ నిరాహార దీక్షను చేపట్టిన ఆయన 1952 డిసెంబరు 15న స్వరాష్ట్రం కోసం ఆత్మార్పణ చేశారు. ఆయన ఆత్మార్పణం తెలుగు ప్రజల ఉద్యమానికి ఊపిరి పోసింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ సభ్యులు శ్రీ పరిటాల వెంకటసుబ్బయ్య గారు మరియు ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ మాలేపాటి వెంకటేశ్వరరావు, సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాలం నాగరాజు రావు, ఉపాధ్యక్షులు జూటూరు నాగరాజు, యాదల్ల కృష్ణమూర్తి, దరిశ సుబ్బరాజు, జాయింట్ సెక్రెటరీ నరసింహ, దిండుకుర్తి సుబ్బరాయుడు, జాయింట్ సెక్రెటరీ సునీల్ కుమార్, సగల రాధాకృష్ణమూర్తి, జాయింట్ ట్రెజరర్ వెంకటేశ్వర్లు, కొప్పరపు శ్రీనివాసులు, వెంకట సుబ్బారావు, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య కొండపల్లి వెంకట సాయి కుమార్, దర్శి సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్య సంఘం గౌరవ సభ్యులు శ్రీ కొండపల్లి వెంకట సుభాష్ కుమార్ గారు మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కడప జిల్లా పార్టీ అధ్యక్షులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి వైయస్సార్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కంపూడి రాజా సిఫారసు మేరకు శాసనమండలి సభ్యులు డిసి గోవిందరెడ్డి బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ సుధ ఏపీ ఫుడ్ కమిషన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి ఆశీస్సులతో చిత్తా గిరి ప్రణీత్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ నియామకం విషయం తెలిసినా వెంటనే పోరుమామిళ్ల నాయకులు యువకులు గిరి ప్రణీత్ రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేసిన పిమ్మట అందరూ ర్యాలీగా వెళ్లి గోవింద రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సాహవంతుడు, యువకుడు గతంలో నియోజకవర్గ యువ నాయకునిగా పనిచేసిన ప్రణీత్ రెడ్డి సేవలు నియోజకవర్గంలోనే కాక రాష్ట్రంలో కూడా ఉపయోగపడాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలియజేశారు. పోరుమామిళ్ల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకురాలు కిష్టమ్మ ను కలిసి ఆమె ఆశీస్సులు కూడా తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని చిత్తశుద్ధితో పార్టీకి పనిచేసే యువకులలో ఉత్తేజం నెలకొల్పి 2029 లో జగన్మోహన్ రెడ్డిని సీఎం గా చూడాలని, అహర్నిశలు కష్టపడతానని, నాపై నమ్మకంతో ఈ పదవి నాకు ఇచ్చిన నమ్మకాన్ని తప్పకుండా నిలబెడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్త రవి ప్రకాష్ రెడ్డి మండల అధ్యక్షులు సి బాషా జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్ కల్లూరు రమ ణారెడ్డి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పోరుమామిళ్ల పరిశీలకులు ఓ ప్రభాకర్ రెడ్డి చాపాటి నారాయణరెడ్డి గాజులపల్లె రవిచంద్ర రెడ్డి రాళ్లపల్లి నరసింహులు రాజీవ్ భాషా ఎంపీటీసీలు వార్డు మెంబర్లు వైయస్సార్సీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ర్యాలీ నవంబర్ 11కు వాయిదా

### జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ పై నవంబర్ 4 న జరగవలసిన ర్యాలీ కార్యక్రమాన్ని నవంబర్ 11 కు వాయిదా వేయడం జరిగిందని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి వైసిపి పార్టీ శ్రేణులకు ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి పత్రికా ముఖంగా తెలియజేస్తూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పులివెందుల లో నవంబర్ 4వ తేదీన చేపట్టవలసిన ర్యాలీలను నవంబర్ 11వతేదీనమంగళవారం చేపట్టాలని పార్టీ అధ్యక్షుల వారి ఆదేశాలతో పార్టీ నిర్ణయించడం జరిగిం దనరు. కావున పులివెందుల నియోజకవర్గంలో మున్సిపాలిటీ, రూరల్ నాయకులకు కార్యకర్తలు ఈ మార్పును ప్రతి ఒక్కరూ గమనించ వలసినదిగా తెలియజేయడమైనది తెలిపారు.

# అమరజీవి త్యాగఫలితమే ఆంధ్ర రాష్ట్రం

### ఎస్టీయు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టిరామమోహన్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామ్మోహన్ అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని శనివారం మైదుకూరు స్థానిక మార్కెట్ కూడలిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం 1952 అక్టోబర్ 19 నుండి 58 రోజుల పాటు నిరాహారదీక్ష చేసి డిసెంబర్ 15, 1952 ఆయన మరణించారన్నారు. ఆయన మరణముతో ముగిసిన దీక్ష ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు దారితీసిందని ఆ తర్వాత 1956 నవంబర్ 1 ఆంధ్రప్రదేశ్ అవతరణ ఏర్పడింది అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్. మైదుకూరు హెడ్మాస్టర్ ఎస్ యం డి ఇలియాస్ అహమ్మద్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని ఆయన త్యాగం నేటి తరానికి స్ఫూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు మండల ఆర్థిక కార్యదర్శి విజయ్ నరసింహ రాజు,ఎస్టీయు సీనియర్ నాయకులు దరిశ శ్రీనివాసులు, అందే బాలగంగాధర్ రావు, రాధా నరసింహరాజు , కె ఆనంద రావు, గుండా పద్మనాభయ్య,మూడే సురేంద్రనాయక్,బాబు తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరులో పెన్షన్లు పంపిణీ లో పాల్గొన్న టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య నాయుడు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు లో పెన్షన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు వెంకట సుబ్బయ్య. శనివారం ఉదయం ఏడు గంటల నుంచి 10గంటల వరకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగస్వాములు కావాలని ఇచ్చిన పిలుపుమేరకు ఎమ్మెల్యేసుధాకర్ యాదవ్ ఆదేశాను సారం దువ్వూరు లోని టీచర్ కాలనిలో టీడీపీ నాయకులు పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు పెన్షన్లు అందజేశారు. గ్రామ సచివాలయం సిబ్బంది గురు లక్ష్మి తో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది.

# ప్రకృతి వ్యవసాయం, ఆరోగ్యంపై అవగాహన

### – ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం, ఆరోగ్యంపై అవగాహన కల్పించినట్లు అధికారి డా.ఓబుల్ రెడ్డి వెల్లడించారు. శనివారం తంగేడుపల్లి గ్రామంలో ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయోలా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అమల్ ఆరోగ్య రాజ్ మానసిక వికాసంపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, పర్యావరణ కాలుష్యం వల్ల పంట దిగుబడి పెంచేందుకు, అధిక రసాయన ఎరువుల వాడకం ద్వారా అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని, వీటి నివారణకు ప్రకృతి వ్యవసాయం ఎంతో లాభదాయకం అని డా.ఓబుల్ రెడ్డి వివరించారు. అలాగే ప్రకృతి



వ్యవసాయ కేంద్రం కోఆర్డినేటర్ బ్రహ్మం మాట్లాడుతూ జీవామృతం, ఘనమృతం, మీనా అస్త్రం, పంచగవ్యం వంటి వాటిని ఎలా తయారు చేయాలి, ఎలా ఉపయోగించాలి, వీటి వల్ల కలిగే ఫలితాలను వివరించారు. అంతేకాకుండా హెల్త్ అధికారిణి సంధ్యా ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు జాగ్రత్త పడాలని వివిధ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం షమీనా బాను, ఉపాధ్యాయుడు రాఘవరెడ్డి, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

# నీరు శక్తి జీవానికి జీవనాధారం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక క్యాంపు డే-3 జిల్లా పరిషత్ ఉర్దూ హై స్కూల్ ,పులివెందుల నందు నీరు శక్తి ఆదా చేయటం వలన జీవము కాపాడుకొనవచ్చు అనే అంశంపై జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచారం కార్యదర్శి పి. సనాపుల్ల మాట్లాడుతూ సమస్త జీవకోటి మనుగడకు నీరు ప్రాణాధారం.పుష్కలంగా లభించే నీటిని అభివృద్ధి పేరిట కలుషితం చేయడం మంచిది కాదు. భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు చేసే రోజులు వస్తాయనటంలో అతిశయోక్తి లేదు.నీరు ఆదా చేయడం పర్యావరణ పరిరక్షణకు ఎలా ఉపయోగపడుతుంది వివరించారు.జి ప్రసాద్ రెడ్డి ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్లాడుతూ విద్యుత్ అనేది మన దైనందిక జీవితంలో అత్యంత కీలకమైన వనరు.శక్తిని ఆదా చేయటం చాలా అవసరం.అవసరంలేనప్పుడు లైట్లు,ఫ్యాన్లు ఆఫ్ చేయడం ఎల్ఈడి బల్బులు వాడడం,ఎలక్ట్రిక్ వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు రేటింగ్ చూడడం,సోలార్ ఎనర్జీని ఉపయోగించడం,ఏసీ ఉష్ణోగ్రతలను నియంత్రించటం,చార్జర్లు,అడాప్టర్లు అన్ ప్లగ్ చేయడం చాలా అవసరమని,శక్తి పరిరక్షణ కేవలం డబ్బు ఆదా చేయడం మాత్రమే కాదు మన పర్యావరణాన్ని భవిష్యత్తును తరాలను కాపాడడమే. ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ మనము చేసే ప్రతి చిన్న చర్య కూడా సమాజానికి చాలా అవసరం,నీటిని,ఇంధనాన్ని సమర్ధవంతంగా వాడుకుంటూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి,నీటిని, ఇంధనాన్ని ఆదా చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞ ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి. బాలనారాయణ అధ్యాపకులు వాలంటీర్లు సువర్ణ పాల్గొన్నారు.

# హృదయపేట గ్రామంలో విధులను పరిశుభ్రం చేసిన టీడీపీ నేత జయరామి రెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం లోని లింగారెడ్డి పల్లె గ్రామ పంచాయితీ హృదయపేట గ్రామం లోని ఎస్సి కాలనీ వీధులన్నీ కంపచట్లతో నిండిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకుడు బసిరెడ్డి జయరామిరెడ్డి ఆయన సొంత నిధులతో జెసిబి సహాయంతో వీధులను పరిశుభ్రం చేయించారు. అనంతరం స్మశానంలో ఉన్న కంప చెట్లను కూడా తొలగించారు.ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ పరిధిలో ఎటువంటి సమస్యలు ఉన్నా సత్వరమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.. ఏవైనా ప్రజా సమస్యలు ఉంటే తమ దుష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని ఆయన అన్నారు.

# అమరజీవికి ఘన నివాళులు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భంగా శనివారం కలసపాడు అమ్మవారి శాల ప్రాంగణంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గొంట్లా రామాంజనేయులు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. మండల సంఘం అధ్యక్షుడు గొంట్లా రామాంజనేయులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను, ఆంధ్ర రాష్ట్ర అవతరణ గురించి, వారి అడుగుజాడలలో నడవడమే వారికి మనం అర్పించే నివాళి అని విపులంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి సుదర్శన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు జాలాది రవీంద్ర కుమార్, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కామిశెట్టి శ్రీరాములు,భవనాసి పూర్ణచంద్రరావు, జాలాది మెడికల్ సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి జాలాది నారాయణ, ఆర్థిక కార్యదర్శి చాటకొండు సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ జక్కా సుధాకర్, కమిటీ సభ్యులు సుంకు సత్యనారాయణ, భవనాసి రాధాకృష్ణ వరప్రసాద్, బొగ్గరపు సుబ్బారావు, భవనాసి యల్లయ్య, మడియాల వెంకటేశ్వర్లు, గొంట్ల రమణయ్య, చాటకొండు రమేష్, సుంకు వెంకటేష్, నూకల శంకరయ్య, గొంట్ల దుగ్గయ్య, సుంకు రామ సుధాకర్, జాలాది బ్రహ్మయ్య, జాలాది నరసింహారావు, జాలాది చిన్న సత్యనారాయణ, పబ్బతి సత్యనారాయణ, చాటకొండు సత్యనారాయణ, తుమ్మలపెంట సుబ్బారావు తదితరులు పాల్గొని, నివాళులర్పించారు.

# ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ.. కార్యక్రమంలో టిడిపి నాయకులు



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా టిడిపి నియోకవర్గ నేత మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ, నియోజక వర్గ ఇన్చార్జి యువనేత కొణిరెడ్డి రితీష్ కుమార్ రెడ్డిల ఆదేశాల మేరకు కలసపాడు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గత ప్రభుత్వం కంటే నేటి అధికార టిడిపి ప్రభుత్వం ముందంజలో ఉందని తెలుగుదేశం పార్టీ నాయకుడు యువకుడు బుస్కె శ్రావణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజనా సచివాలయ సిబ్బంది, రాజేష్ పాల్గొని లబ్ధిదా రులు అందరికీ అందుబాటులో ఉండి వారికి పంపిణీ చేయాల్సిన పెన్షన్ పరిశీ లించారు. లబ్దిదారులకు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వృద్ధులు, వికలాంగులు, పెన్షన్ దారులు ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు అక్కివారిపల్లె కలసపాడు గ్రా మాలలో అన్నివర్గాల వారికి అండగా టిడిపి నేతలు అందుబాటులో ఉండి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను పొందేందుకు కృషి చేస్తామని తేలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల చెరువును పరిశీలించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి.

**చెరువు కట్టపై ఉన్న కంప చెట్లు ముళ్లపదలను తొలగించాలి. – కాలువపై కల్వర్టు నిర్మిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ.**



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పార్టీ నాయకులతో కలిసి శనివారం పోరుమామిళ్ల చెరువును పరిశీలించారు.గత పది రోజుల క్రితం వచ్చిన మోంథా తుఫాను కారణంగా ముఖ్యంగా వరి, మొక్కజొన్న పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం ప్రస్తావించారు.నాలుగు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ చెరువు కాకతీయుల కాలానికి చెందిన పురాతన చెరువుగా గుర్తింపు పొందింది అన్నారు. యునెస్కో గుర్తింపు పొందిన ఈ చెరువును గతంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారుల బృందంతో కలిసి సందర్శించినట్లు ఎమ్మెల్సీ గుర్తు చేశారు.ఈ చెరువు వేల ఎకరాలకు నీటిపారుదల అందించడమే కాకుండా, పోరుమామిళ్ల పరిసర ప్రాంతాలకు భూగర్భ జలాల స్థాయిని పెంచడంలో, అలాగే వాటర్ స్కీమ్ ద్వారా త్రాగునీటి సరఫరాలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన తెలిపారు.చెరువు కట్టపై ప్రస్తుతం కంప చెట్లు, ముళ్ల పొదలు పెరిగి కట్ట బలహీనమైందని, కట్ట ఎప్పుడైనా తెగే ప్రమాదం ఉందని ఎమ్మెల్సీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్ కూడా చెరువును సందర్శించారని తెలిపారు. చెరువు కట్ట పై ఉన్న కంపచెట్లు ముళ్ళ పొదలను తొలగించి కట్టపై అక్కడక్కడ మరమ్మతులు పనులు చేయాలనీ, ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనీ జిల్లా కలెక్టర్ ను కోరారు.అదే విధంగా, రైతుల అభ్యర్థన మేరకు చెరువు నుంచి పొలాలకు కాలవ ద్వారా నీళ్లు వెళ్లే కాలవపై కల్వర్ట్‌ను ఎంపీ నిధుల ద్వారా నిర్మిస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రామయపల్లి నుంచి చెరువు కట్ట మీదుగా కాలువ కట్ట వరకు రూ. 5 కోట్లతో తారు రోడ్డును నిర్మించినట్లు కూడా ఆయన గుర్తుచేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా రమణా రెడ్డి ఉన్న సమయంలో రామాయపల్లిలో మార్కెట్ యార్డ్ నిర్మాణం ప్రారంభమైందని, అయితే ఈ ప్రభుత్వం ఆ పనులను పూర్తి చేయకుండా వదిలేసిందని ఆయన పేర్కొన్నారు. మొక్కజొన్న, వరి వంటి పంటలకు సరైన ధరకోసం, రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డ్‌ను పూర్తి చేసి, అందులో డ్రైయర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాశినాయన మండలం జెడ్పిటిసి దేవసాని సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మండల అబ్జర్వర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు రాళ్లపల్లి నరసింహులు, రాజీవ్ భాష, గాజులపల్లి రవిచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, వార్డు మెంబర్ హుస్సేన్ పీరా, పార్టీ నాయకులు శివయ్య, నారాయణరెడ్డి, బాలుడు, గంగయ్య, షేక్ మస్తాన్, రామలక్ష్మన్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి, పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు నాగభూషణం దాతృత్వం..!

**వర్షాలకు దెబ్బతిన్న రోడ్డును పట్టించుకోని అధికారులు..**

**సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు చేపట్టిన టిడిపి నాయకుడు.**



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు తెలుగుదేశం పార్టీ అభిమాని వడ్లపూటి నాగభూషణం ఇటీవల కురిసిన వర్షాలలోపోరుమామిళ్ల మెయిన్ రోడ్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద అనేక నెలలుగా రోడ్డు మరమ్మతులకు గురైన పట్టించుకోక పోవడంతో ఆయన సొంత నిధులు వేచించి ప్రధాన రహదారిలో గుంతను గూర్చి వేశారు. రహదారి ప్రధాన రహదారి కావడంతో నిత్యం అనేక వాహనాలు ప్రయాణిస్తూ ఉండేది గుంతలు పడిన ప్రదేశంలో మరమ్మత్తులు చేయకపోవడంతో నిత్యం ఏదో ఒక వాహనం బారినబడి ప్రమాదాల గురిఅయ్యేవి రహదారి లో ప్రయాణించాలంటే వాహనదారులు చిన్నపిల్లలు వృద్ధులు వెళ్లాలంటే అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు, శుక్రవారం రాత్రి మరమ్మతులకు గురైన సిసి రోడ్డుకు మరమ్మతులు చేపట్టిన ఆర్యవైశ్య ప్రముఖుడు టిడిపి సీనియర్ నాయకుడు వడ్ల పూటి నాగభూషణం చేసిన పనికి వాహనదారుడు ప్రజలు అభినందించారు..!

## నేడు హిందూ బంధువుల కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**ఓంకార క్షేత్ర కమిటీ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం**



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని అనంతగిరి క్షేత్రమునందు ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హిందూ బంధువుల కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఓంకార అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ చుట్టుపక్కల పరిసర ప్రాంతంలోని హిందూ బంధువులందరూ వనభోజన కార్యక్రమానికి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్తీకమాసం సందర్భంగా పరమశివునికి రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక అలంకరణలో దర్శనం భాగ్యం కలిగేలా అన్ని ఏర్పాటు చేశామన్నారు . ఓంకార క్షేత్ర కమిటీ అభివృద్ధి కమిటీ వారు దాతల సహాయ సగహారాలతో అనంతగిరి ఆలయ ప్రాంగణాల నందు వన భోజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ శంభూ ప్రసాద్, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,వి సుబ్బారావు,ఆవోప సెక్రెటరీ సి,వి నాగేశ్వరరావు, పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, రామయ్య పలువురు తెలిపారు. హిందూ బంధువుల కార్యక్రమాల సందర్భంగా స్థానికంగా ఉన్న పలువురు నాయకులకు అధికారులకు హిందూ సోదరులందరికీ ఆహ్వాన పత్రిక అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతగిరి క్షేత్రంలో వెలసిన శ్రీ మృత్యుంజయ ఆలయంలో గణపతి పూజ శివునికి రుద్రాభిషేకం విశేష పూజలు ఉదయం 6 గంటలకు జరుగుతాయని అనంతరం భక్తులకు ప్రత్యేక అలంకారము స్వామివారి దర్శనం ఉంటుందన్నారు, అలాగే ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అనంతగిరి ఆలయాల ప్రాంగణం నందు హిందూ బంధువుల కార్తీక వనభోజనం మహోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు బద్వేల్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పలువురికి ఆహ్వానం ఫలికారు,అభివృద్ధి కార్యక్రమాలు ధార్మిక కార్యక్రమాలు చేయుటకు అంతేగాక ప్రముఖమైన ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుటకు ఓంకారంలో ప్రతి హిందువు భాగస్వాములై సహాయ సహకారాలు అందజేయాలని వారు కోరారు, కార్తీక వనభోజనం సందర్భంగా భక్తులకు చిన్మయ మిషన్ శ్రీ స్వామిజీ తురియానంద సరస్వతి గారు అధ్యక్షులు చిన్మయ మిషన్ శ్రీ లలిత పంచాయతన కడప వారిచే ఆధ్యాత్మిక, ప్రవచనం కలదు, కార్యక్రమం అనంతరంశ్రీకరి నృత్యాలయం కడప వారిచే నంది అవార్డు గ్రహీత కళ్యాణి బృందంచే భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. హిందూ బంధువుల కుఅందరికీ కార్తీక వనభోజనం మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు.కావున ఈ కార్యక్రమంలో పట్టణ పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## జనకోటి త్రిక'రణ'శుద్ధి-గళమెత్తిన సంతకం

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం**

**వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం**



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమం ఊపందుకుంది. కోటి సంతకాల సేకరణ శర వేగంగా సాగుతోందని సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో సింహాద్రిపురం మండల అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన పులివెందుల తాలూకా సింహాద్రిపురం మండలం కసునూరు,ముసల్ రెడ్డి పల్లె గ్రామం లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రజా ఉద్యమం కోసం కోటి సంతకాల సేకరణకు కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 కాలేజీలు కట్టడం జరిగిందన్నారు. అందులో ఐదు కాలేజీలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. మెడికల్ కాలేజీలకు వచ్చిన 50 సీట్లను కూటమి ప్రభుత్వం వెనక్కి పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేయడం జరుగుతుందని వారన్నారు.కూటమి ప్రభుత్వం అరాచక పాలన, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. నవంబర్ 11వ తేదీ నిర్వహించబోయే ప్రజా ఉద్యమం ర్యాలీలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిషికేశవరెడ్డి, నీలవర్ధన్ రెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఈశ్వరయ్య, అంకల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, రామాంజి రెడ్డి, పుల్లారెడ్డి, పవన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, తిరుమణి రెడ్డి, తదితర వైకాపా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్విజ్ పోటిలకు ఎంపిక

**– విధ్యార్థి పట్ల ఎంఇఓ, హెచ్ఎం హర్షం**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి శివకేశవ రాష్ట్రస్థాయి క్విజ్ పోటిలకు ఎంపికైనట్లు హెచ్ఎం శివ మునెమ్మ తెలిపారు. విధ్యార్థి నియోజ కవర్గ స్థాయి క్విజ్ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. దీంతో స్థానిక ఎంఇఓ వెంకట్రామిరెడ్డి, హెచ్ఎం శివమునెమ్మ లు హర్షం వ్యక్తం చేశారు. గతంలో కూడా విద్యార్థి వివిధ పోటీల్లో విజేతగా నిలిచారని, ప్రతి విద్యార్థి ఎంచుకున్న రంగాల్లో చక్కని ప్రణాళికతో ఉన్నతస్థాయికీ ఎద గాలని ఆకాంక్షించారు. అలాగే ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు.

## కాశీబుగ్గలో తొక్కిసలాట జరగడం బాధాకరం.

**మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి**



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కాశీ బుగ్గ తొక్కిసలాట ఘటన చాలా బాధాకరమని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. తొక్కిస లాటలో మృతి చెందిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రైవేట్ ది అని, ఒడిశా రాజ కుటుంబం తిరుమలపై అలిగి కాశీబుగ్గలో గుడి కట్టారు. గుడి జులైలోనె ప్రారంభమైంది పెద్దఎత్తున భక్తులు వస్తారని ఆలయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటే ఇంతటి ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. క్యూలైన్లో మహిళల మధ్య గొడవ జరిగి తోపులాట జరగడం చాలా బాధాకరమని ఆయన సానుభూతి వ్యక్తం చేశారు.

# బద్వేలు నియోజకవర్గాన్ని కడప జిల్లాలోనే కొనసాగించాలి..!

## కూటమిప్రభుత్వం ఈవిషయంపై స్పష్టతప్రకటించాలి

## – భారతకమ్యూనిస్టుపార్టి సి పి ఐ జిల్లాకార్యదర్శి గాలి చంద్ర

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలునియ్జొజకవర్గాన్ని కడపజిల్లాలోనే కొనసాగించాలిఅని తక్షణమే కూటమిప్రభుత్వం ఈవిషయంపై స్పష్టత ప్రకటించాలని భారత కమ్యూనిస్టుపార్టి సి పి ఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. బద్వేలు పట్టణం లో శనివారం సిపిఐ కార్యాలయం జె,వి,భవనం నందు దుదళిత హక్కులపోరాటసమితి ఆధ్వర్యంలో నియ్జొజకవర్గంలోని ప్రజాసంఘాలు,మరియు మేధావులతో , దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఇమ్మానుయేలు,అద్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలోసిపిఐ కడపజిల్లా కార్యదర్శి గాలిచంద్ర ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బద్వేలునియోజకవర్గం సుదీర్గకాలంగా కడపజిల్లాలోనే కొనసాగుతున్నది బద్వేలు ప్రాంత ప్రజలు కడపతో వారిజీవన విధానం ముడిపడి ఉన్నది అంతేకాకుండ కాశీనాయన మండలంనుండిప్రజలు వారిసమస్యలపరిష్కారం కొరకు జిల్లాకు పోవాలంటే ప్రస్తుతం తొంబైకిలోమీటర్లైతే జిల్లాకు చేరుకోవచ్చు అదే రాజంపేట ఐతే దాదాపు నూటాఅరవైఐదు కిలోమీటర్లదూరం ప్రయాణించ వలసిఉన్నది ఇదిప్రధాన మైనసమస్య అలాగే సిద్దవటంమద్యలో ఫారెస్టు గేటు ఉన్నది కడపఅభివృద్ధి చెందుతున్న జిల్లాకనుక పరిపాలన విద్య వైద్యం ఉపాది విషయంలో ను రవాణా సౌలభ్యంలోను కడపఐతే ఈప్రాంతప్రజలకు అనుకూలంగా ఉంటుంది అలాగే ఆధారుకార్డు ఆధారంగా బతుకుతున్న ఈప్రాంత ప్రజలు మళ్ళీ ఆధారు కార్డులను అంటే ప్రభుత్వపథకాల అమలువిషయంలో గందరగోళానికి గురికావలసిన పరిస్తితి వస్తుంది కడపజిల్లానుండి బద్వేలును విడదీయాలనుకోవడం అశాస్త్రీయం గాక ఇంకేమిటో కూటమిప్రభుత్వం సమాధానంచెప్పాలన్నారు. ప్రజలను గందర గోళానికి గురిచేసేప్రకటనలు వస్తున్నా ఈప్రాంతకూటమి ప్రభుత్వనాయకులు గాని ప్రభుత్వపెద్దలుగాని స్పందించక పోవడాని గలకారణమేమిటో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు ఒకవేల ఏకపక్ష నిర్ణయంజరపాలని చూస్తే బద్వేలు నియోజకవర్గప్రజలను ప్రజాసంఘాలను అన్నివర్గాలప్రజలను ఏకంచేసి బద్వేలునియోజకవర్గాన్ని కాపాడుకుంటాం ఎటువంటి ఆందోళనల



కైనా సంసిద్ధమన్నారు మీరు దళిత నాయకులు చెనరాయుడు వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.బద్వేలు నియోజకవర్గం పేరుకే ఎస్సీ నియోజకవర్గం కానీ పెత్తనం అంతా అగ్రవర్ణాలదేనని, వారన్నారు. బద్వేలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందకుండా మరో 20 ఏళ్లు వెనక్కినట్టే ప్రయత్నం పాలకులు చేస్తున్నారని, అలాంటి ప్రయత్నం విరమించుకోవాలని లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు పి బాలు ,సిపిఐబద్వేలు నియోజకవర్గకార్యర్శి పిడుగుమస్తాన్ , దళితనాయకులు నారాయణ అృబేద్కర్ విగ్రహకమిటి నాయకులు యన్ చెంద్రాయుడు, డి బిఎఫ్ నాయకులు చిన్నయ్య, దళిత సీనియర్ నాయకులు ఓ వి ఎస్ ప్రసాద్, దళిత నాయకులు కూకట్పల్లి మురళి, తిరుపాల్, బీసీ సంఘం నాయకులు కత్తి బ్రహ్మయ్య, డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు పడిగా వెంకటరమణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు నల్లిపోగు నాగేశం, వృత్తిదారుల సంఘం నాయకులు నాగరాజు, ఏఐవైఎఫ్ నాయకులు భరత్ ,మునిరత్నం, మహిళా సంఘం నాయ కులు విజయమ్మ, గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచ లయ్య, డి హెచ్ పి ఎస్ నాయకులు ఓబులేసు,ఏఐటీయూసీ నాయకులు ఇర్ల నాగేష్, జి ఎల్ నరసింహ, నాయకులు సుబ్బారెడ్డి వెంకటేష్ సుధాకర్ ప్రసాద్ వివిదప్రజాసంఘాల మరియు సిపిఐపార్టి నాయకులు పాల్గొన్నారు

# హెూంగార్డ్స్ సంక్షేమానికి ప్రాధాన్యత



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో హెూంగార్డ్ సంక్షేమానికి జిల్లా ఎస్పీ ఎంతగానో కృషి చేస్తున్నారని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కమాండెంట్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం హెూంగార్డ్ యూనిట్ పరిశీలన లో భాగంగా కడపకు వచ్చిన ఆయన మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీ నచకేత విశ్వనాధ్ హెూంగార్డుల అభివృద్ధి కోసం ఎంతగానో సహాయ సహకారాలు అందిస్తున్నారని వాటికి తగ్గట్టుగానే హెూంగార్డ్స్ విధుల్లో ఎటువంటి లోటుపోట్లు తేకుండా సక్రమంగా ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చాలని వారికి తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ వల్ల వచ్చే ఉపయోగాలను వారికి తెలియజేసి ప్రతి ఒక్కరు పీఎం ఎస్బి వై పాలసీ లు తప్పకుండా రెన్యూవల్ చేసు కోవాలని సూచించారు. హెూంగార్డ్స్ పోలీసు వారితో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతి భద్రతల పరిరక్షణలో నేరాలను ఆరికట్టడంలో పోలీ సులకు వెన్నుదన్నుగా ఉంటున్నారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభ వించినప్పుడు, పండుగలు, వి.ఐ.పి., వి.వి.ఐ.పి. పర్యటనలకు వచ్చు సంద ర్భములలో పోలీసులకు వారి యొక్క సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నా యని తెలియజేశారు. ఇదే విధంగా హెూంగార్డ్స్ తమ సేవల్ని చిత్తశుద్ధితో నిర్వ హించి జిల్లా పోలీసు శాఖకి మంచి పేరు తేవాలని ఆశిస్తున్నానని తెలి పారు.కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలరెడ్డి,హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతవ్యక్తిగత శుభ్రత పాటించడం పై అవగాహన కార్యక్రమం

## డాక్టర్ వై శ్రీనివాసులు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోగల భావనారాయణ నగర్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డాక్టర్ వై శ్రీనివాసులు ఆధ్వర్యంలో కీటక జనత వ్యాధులను గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత గురించి వ్యక్తిగత శుభ్రత పాటించడం వల్ల నీళ్ల విరోచనాలను అరికట్టవచ్చని తెలియజేశారు ఆహారం తినక ముందు ఆహారం తిన్న తర్వాత కాళ్లు చేతులు శుభ్రపరచుకోవడం వల్ల వ్యాధులు బారి నుండి తప్పించుకోవచ్చు అని తెలియజేశారు ఇందులో భాగంగా మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సుబ్బరాయుడు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దోమ కాటు భారీ నుండి తప్పించుకోవాలంటే ప్రతి శుక్రవారం తప్పకుండా ఫ్రైడే డ్రైడే పాటించాలని తెలియపరిచారు హెల్త్ అసిస్టెంట్ ఎస్ శ్రీరామయ్య మాట్లాడుతూ ప్రతి సోమవారం దోమలకు నిలయమైన ప్రదేశాలను గుర్తించి ఏపీ ఏఎన్ఎం హెల్త్ యాప్ ద్వారా క్లియర్ చేయవలెను పగటిపూట కుట్టే దోమ ఏ డీస్ ఈజిప్ట్ అనే ఆడదామా డెంగ్యూ వ్యాధి వస్తుందని తెలియజేశారు హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు మాట్లాడుతూ ఆడ ఎలా ప్లస్ దోమ రాత్రిపూట కొట్టడం వల్ల మలేరియా జ్వరం వస్తుందని తెలియజేశారు పి మురళీదేవి గారు హెడ్మాస్టర్ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి తెలియపరిచారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య మరియు ఏఎన్ఎం సి వి సుబ్బనరసమ్మ ఆశ జయమ్మ కుమారి ఉపాధ్యాయ బృందం బి శైలజ జి జనార్ధన్ జి గురవయ్య జి వెంకటేష్ జిసి నరసింహ పాల్గొన్నారు

# బద్వేల్ రెవెన్యూ డివిజన్ ను బద్వేల్ లోనే కొనసాగించాలి..!

## బద్వేల్ రెవెన్యూ డివిజన్ ను రాజంపేట జిల్లాలో కలిపితే నాయకులు ద్రోహులుగా మిగిలిపోతారు.

## సిపిఐ ఎంఎల్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్ హెచ్చరిక.

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ రెవెన్యూ డివిజన్ ను బద్వేల్ లోనే కొనసాగించాలిఅని అదేవిధంగాబద్వేల్ రెవెన్యూ డివిజన్ ను రాజంపేట జిల్లాలో కలిపితే కూటమి నాయకులు బద్వేల్ నియోజకవర్గానికి ద్రోహులుగా మిగిలిపోతారుఅని సిపిఐ ఎంఎల్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న బద్వేల్ రెవెన్యూ డివిజన్ ను రాజంపేట జిల్లాలో కలపకుండా యధావిధిగా కడప జిల్లాలోని కొనసాగించి రెవిన్యూ డివిజన్ ను యధా విధంగా ఉంచాలని , బద్వేల్ రెవెన్యూ డివిజన్ ను ఏమాత్రం కదిలించిన టిడిపి ప్రభుత్వానికి బద్వేల్ నియోజకవర్గంలో పుట్టగతులు ఉండవని సిపిఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ కోర్టులో డివిజనల్ అధికారి చంద్రమోహన్ గారికి ఆ పార్టీ బృందం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ రెవెన్యూ డివిజన్ గతంలో రాజంపేట రెవెన్యూ డివిజన్ గా ఉండేదని బద్వేల్ ప్రాంత వామపక్ష పార్టీలు, రాజకీయ పార్టీలు దళిత బహుజన ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పోరాటం చేయడంతో గత ప్రభుత్వం జిల్లాల విభజన భాగంగా రెవిన్యూ డివిజన్ ను ఏర్పాటులో భాగంగా బద్వేల్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతం మండలాలైన బద్వేలు, పోరుమామిళ్ల ,బి కోడూరు ,కలసపాడు కాశినాయన, గోపవరం తో పాటు మైదుకూరు నియోజకవర్గం లో %దీ%. మఠం , మైదుకూరు మండలాల ప్రజలు సంతోషించారని వారన్నారు. గతంలో రాజంపేటకు డివిజన్ గా ఉన్నప్పుడు కలసపాడు మండలం ఎగువ రామాపురం నుండి గోపవరం మండలం నుండి సూరో పల్లి నుండి రాజంపేటకు పోవాలంటే 150 కిలోమీటర్లకు పైబడి 500 రూపాయల ఖర్చుతో భూ సమస్యల పరిష్కారం కొరకు పోవాల్సి వచ్చేదన్నారు. దాంతో ఇక్కడ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని అవస్థలు పడేవారున్నారు. రాజంపేటలో పని ముగించుకొని వచ్చేసరికి సిద్ధవటం దగ్గర రోడ్డుపైన చెక్పోస్ట్ మూసి వేయడంతో మైదుకూరు తిరుక్కుని బద్వేల్ నియోజకవర్గానికి ఆయా మండలాలకు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రజా పోరాటాలు ఒక పక్క గత ప్రభుత్వం కృషితో బద్వేల్ రెవెన్యూ డివిజన్ ఏర్పడి ఇప్పుడిప్పుడే భూ సమస్యలు పరిష్కారం



అవుతున్న సందర్భంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ జిల్లాల విభజన కారణంగా రాజంపేట జిల్లాను చేయడం అందులో బద్వేల్ రెవిన్యూ డివిజన్ ని రాజంపేటలో కలపాలనటం ఊహాగానాలపై బద్వేల్ ప్రాంత, రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలకు విముక్తి కల్పించాలని వారన్నారు. ఏమాత్రం బద్వేల్ డివిజన్ ను రాజంపేటలో కలిపితే ఇప్పటికే బద్వేల్ నియోజకవర్గం లో ఐదు పర్యాయాలు టిడిపిని , కూటమి ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజలు బుద్ధి చెప్పారని , రెవెన్యూ డివిజన్ ను రాజంపేటలో కలిపితే టిడిపి పార్టీ, కూటమికి పుట్టకథలు ఉండవని వారి హెచ్చరిక చేశారు. తక్షణమే ఆర్డివో గారు స్పందించి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి , ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి రెవిన్యూ డివిజన్ ను యధావిధిగా కొనసాగించాలని ఈ ప్రాంత కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని వారు తెలిపారు. స్పందించిన ఆర్డిఓ చంద్రమోహన్ : బద్వేల్ రెవెన్యూ డివిజన్ కడప జిల్లాలోనే కొనసాగి రెవిన్యూ డివిజన్ యధావిధిగా ఉంటే డివిజన్లోని 9 మండలాల భూ సమస్యలను పరిష్కారం అయ్యేదానికి బద్వేల్ రెవిన్యూ డివిజన్ నడిబొడ్డున ఉండడంతో ఇటు బ్రహ్మ సాగర్ అటు సోమశిల వెనుక జలాలు బద్వేల్ ప్రాంతానికి వస్తే ఈ ప్రాంత సమస్యలు పరిష్కారంతోపాటు రైతులు, కార్మికులు పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందని వారన్నారు. తక్షణమే కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి ప్రజాబి ప్రాయాలను తీసుకుపోయి డివిజన్ ఇక్కడే ఉండే విధంగా కృషి చేస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే. జకరయ్య ఏరియా కమిటీ సభ్యులు బాబు, విజయరావ్, చంద్రపాల్, శివరాం పాల్గొన్నారు.

# మాజీ ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగర పర్యటనకు శనివారం కడప విమానా శ్రయానికి వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీ నచికత విశ్వనాథ్ స్వాగతం పలికారు.



## 2026 రచయితల మహాసభలకు ఆహ్వానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి రచయితల సంఘం కార్యవర్గం తో శనివారం సాయంత్రం కడప స్టేట్ గెస్ట్ హౌస్‌లో భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును గౌరవపూర్వకంగా కలసి వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 2026 లో రాష్ట్రస్థాయిలో జరిగే రచయితల మహాసభలకు ఆహ్వానించి చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వెంకయ్య నాయుడు మహాసభలకు తప్పకుండా వస్తానని చెప్పారని, అలాగే ఆయన వైయస్సార్ కడప జిల్లాలో జరిగే సాహిత్య కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారని అన్నారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, జిల్లా రచయితల సంఘం సంయుక్త కార్యదర్శి డాక్టర్ పొదిలి నాగరాజు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి, వెల్లాల వెంకటేశ్వరాచారి,డాక్టర్ కోడూరు స్వతంత్ర బాబు, విష్ణు ప్రియా తదితరులు హెూటల్స్ అధినేత టంగుటూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## బద్వేలు ఆర్డీవో ఆధ్వర్యంలో చికెన్,మటన్, చేపల షాప్‌ల యజమానులతో ప్రత్యేక సమావేశం

### మాంసం కృతులు వేలాడదీసి ప్రజలకు అసౌకర్యం కలిగించరాదు






**బద్వేల్, మేజర్‌న్యూస్:** రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ అధ్యక్షతన శనివారం బద్వేల్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయం నందు మునిసిపల్, రెవిన్యూ, పోలీస్ అధికారులు చికెన్, మటన్, చేపల షాప్‌ల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ మాట్లాడుతూ మాంసం కృతులు అమ్మే ప్రతి యజమాని షాపు నిర్వహించే పరిసర ప్రాంతాలను పరిశుభ్రతను పాటించాలని అన్నారు. అదేవిధంగా షాపులలో వినియోగదారులకు అందించే మాంసం కృతులను బయోడిగ్రేడబుల్ కవర్లు మాత్రమే వాడలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎట్టి పరిస్థితుల్లో వాడరాదని ఎవరైనా అలా వాడితే తనిఖీలలో పట్టుబడితే వారిపై చర్యలు తప్పమన్నారు. సింగల్ సింగల్‌త్రో ప్లాస్టిక్ వల్ల ఎక్కడబడితే అక్కడ కవర్లు వేయడంతో మురికి కాలలలో పడి డ్రైనేజీ పూడికలు తీయడంలో మున్సిపల్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. చికెన్ ,మటన్ బయట వ్రేలాడదీసి అమ్మకాలు చేపట్టరాదని ప్రజలకు అసౌకర్యం కల్పించ కూడదన్నారు. షాప్‌లలో, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోని తమ తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అర్బన్ సీఐ లింగప్ప రూరల్ సీఐ కృష్ణయ్య ఆర్టీసీ డిఎం నిరంజన్, గోపవరం రెవెన్యూ అధికారి త్రిభూవన్ రెడ్డి రెవిన్యూ మున్సిపల్ సిబ్బంది . మటన్ చికెన్ చేపలు నిర్వహించే యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

### ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత సిడిపిఓ శ్రీలత

**వల్లూరు మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో గత 11వ తేదీన స్థానిక హైస్కూల్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించబడినవి. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం బహుమతుల ప్రదాన కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా ఐసిడిఎస్ సీడీపీఓ శ్రీలత, ఎంపీడీవో రఘురాం, ఈవోపి ఆర్ డి శ్రీధర్ చేతుల మీదుగా విజేత విద్యార్థులకు ప్రైజులు అందజేయడం జరిగింది,



ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, కస్తూర్బా ప్రిన్సిపాల్ నసీం మునిషా, అంగన్వాడీ వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సీడీపీఓ శ్రీలత ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఈ తరహా పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు.

## సిఎన్ఆర్ ఆస్పత్రిలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ తనిఖీలు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గాంధీ రోడ్డులోని సిఎన్ఆర్ ఆస్పత్రిలో శనివారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎన్ఆర్ ఆసుపత్రికి నాలుగు సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ లేదని గుర్తించామన్నారు. సిఎన్ఆర్ ఆసుపత్రిని సీజ్ చేయనున్నా మన్నారు. కాగా ఈ నేపథ్యంలోఆస్పత్రి లో ఉన్న డాక్టర్ ఎంబి పద్మజ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో వాగ్వాదానికి దిగడం గమనార్హం. తమకు నోటీసులు ఇవ్వలేదంటూ, తాను ఆన్లైన్లో 30వ తేదీ దరఖాస్తు చేశానంటూ చెప్పడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎన్ఆర్ ఆస్పత్రిలోని వైద్యులు ప్రతాప్ రెడ్డి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ పట్టుబడిన నేపథ్యంలో ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేసేందుకు వచ్చారు.

## అవినీతి నిర్మూలన వారోత్సవాల ర్యాలీ




**కడప క్రైమ్, మేజర్ న్యూస్:** అవినీతి నిర్మూలన వారోత్సవాల సందర్భంగా కడప నగరపాలక సంస్థ అవినీతి నిర్మూలన శాఖ సంయుక్తంగా అవగాహన ర్యాలీని శనివారం నగరంలో నిర్వహించారు. ఈ ర్యాలీలో నగరపాలక సంస్థ కార్యదర్శులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అంబేద్కర్ సర్కిల్ నుండి మహావీర్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వారి చేత అవినీతిని నిర్మూలించేందుకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవినీతి పై అవగాహన పెంచడం, పారదర్శక పరిపాలనను ప్రోత్సహించడం లక్ష్యమని కడప నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరివాహకంలో పంట నష్టంసర్వే

### కుందూలో భారీగా తగ్గిన వరద నీరు



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** గత రెండు రోజుల క్రితం కుందూలో భారీగా ప్రవహించిన వరద నీటితో నదికి ఇరువైపులా సాగైనా పంట పొలాలు నీటి మునిగాయి రైతులకు అపార నష్టాన్ని కలిగించింది పరివాహక గ్రామాల వెంబడి సాగైనా వరి మొక్కజొన్న కంది జొన్న పత్తి పొలాలను నీట ముంచింది వెన్ను దశలో ఉన్న వరి పంట వరద నీటికి నేల వాలింది శనివారం సాయంత్రం రాజోలు ఆనకట్ట నుండి కుందూ నదిలో 8126 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు వరద ప్రవాహం తగ్గిపోయి నది సాధారణ స్థితిలో ప్రవహిస్తోంది శుక్రవారం రాత్రి 23476 వేల క్యూసెక్కుల ప్రవాహంలో ఉన్న నది ఉదయానికి పూర్తిగా తగ్గుముఖ పట్టింది నది ఇరువైపులా పంటలు సాగు చేసి నష్టపోయిన రైతుల వివరాలను ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు వ్యవసాయ శాఖ యాప్ లో ఆ వివరాలు పొందుపరచడం జరుగుతోంది వరద ప్రవాహం తగ్గిపోవడంతో పంట నష్ట వివరాలనుసేకరించే పనిలో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి శివరామ కృష్ణారెడ్డి తెలిపారు.

## యుసిఐఎల్ ఆధ్వర్యంలో పుష్పగిరి విట్రియో రెటినా ఇన్స్టిట్యూట్‌కు 24.20 లక్షలు అందజేసిన అధికారులు

**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక తుమ్మలపల్లి వద్ద ఉన్నటువంటి యురేనియం కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (యు సి ఐ ఎల్) ఆధ్వర్యం లో పుష్పగిరి విట్రియో రెటినా ఇన్స్టిట్యూట్ కు 24.20 లక్షల రూపాయల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) గ్రాంట్‌ను అధికారికంగా ఆమోదించి ఆ సంస్థకు యు సి ఐ ఎల్ జనరల్ మేనేజర్ (మిల్లు) సుమన్ సర్కార్, యుసిఐఎల్ భూసేకరణ అధికారి మరియు సిఎస్ఆర్ ఇన్‌చార్జ్ డాక్టర్ బి.నవీన్ కుమార్ శనివారం అందిం చింది.ఈ ప్రధాన ఆర్థిక సహకారం ప్రత్యేకంగా అవసరమైన వైద్య పరిక ్రాల సేకరణ కోసం కేటాయించబడిందనీ యూసిఎల్ తుమ్మలపల్లె, కడప జిల్లా, చుట్టుపక్కల జిల్లాల చుట్టుపక్కల గ్రామాలలో నివారించదగిన అంధత్వాన్ని తీవ్రంగా తగ్గించే ఉమ్మడి లక్ష్యాన్ని బలోపేతం చేస్తుందనీ ఈగ్రాంట్ చెక్కును యుసిఐఎల్ జనరల్ మేనేజర్ (మిల్లు) సుమన్ సర్కార్, పుష్పగిరి విట్రియో రెటినా ఇన్స్టిట్యూట్ యూనిట్ హెడ్ సూర్య ప్రకాష్‌కు శనివారం అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ సర్కార్ మాట్లాడుతూ ఈ సహాయం అందించడం వలన కడప, యుసిఐఎల్ తుమ్మలపల్లె పరిసర ప్రాంతాలలోని పేద రోగులకు పివిఆర్ఐ ఏటా 5,000 కంటే ఎక్కువ దృష్టి పునరుద్ధరణ శస్త్రచికిత్సలను ఉచితంగా నిర్వహించగల దని అంచనా వేయబడిందనీ ఈ చొరవ అత్యంత దుర్బల వర్గాలకు కీలక మైన, జీవితాన్ని మార్చే కంటి సంరక్షణ సేవలు అందుబాటులో ఉండేలా చేస్తుందనీ అన్నారు.అనంతరం పుష్పగిరి హెడ్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ పి వి ఆర్ ఐ చుట్టుపక్కల గ్రామాల్లో క్రమం తప్పకుండా వైద్య శిబిరాలను నిర్వహిస్తుందనీ, అవసరమైన



శస్త్రచికిత్సలను 3 సంవత్సరాల పాటు ఉచి తంగా చేయవచ్చని సూర్య ప్రకాష్ తన ప్రగాఢ కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, “ఈ గొప్ప లక్ష్యానికి అంకితభావంతో వ్యవహరించినందుకు సియండి,యు సిఐఎల్ నిర్వహణకు ఎంతో కృతజ్ఞతలు తెలుపుతున్నామనీ అన్నారు.ఈ ఉదారమైన సహకారం జీవితాలను ప్రత్యక్షంగా మార్చే అధునాతన పరి కరాలను పొందడంలో కీలక పాత్ర పోషిస్తుందనీ, మన సమాజంలోని వేలాది మందికి చూపు అనే అమూల్యమైన బహుమతిని అందిస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ (కొనుగోలు), ఎస్.కె బర్మాన్, తుమ్మలపల్లెలోని యుసిఐఎల్ భూసేకరణ అధికారి మరియు సి ఎస్ ఆర్ ఇన్‌చార్జ్ డాక్టర్ బి.నవీన్ కుమార్ రెడ్డి సహా కీలక యుసిఐఎల్ అధికారులు పాల్గొన్నారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.

కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, తొండూరు, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం

సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తాం

## విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం

## వైకాపా పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుందని,మెడికల్ కాలేజీలు కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం విద్యార్థుల భవిష్యత్తుకుశాపంగా మారుతుందని, మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తామని, వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలోని జేఎన్టీయూ కళాశాలలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలకార్యక్రమాన్ని వైయస్సార్సీపి పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి,రాఘవేంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా జేఎన్టీయూ విద్యార్థులకుమెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించి వారితో సంతకాలు చేయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమారుతుందని, కోట్ల రూపాయలు పెట్టి మెడికల్ షీట్లు కొనాల్సిన పరిస్థితి తెస్తుందని వారన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను ఆపాలన్నారు. లేదంటే వైకాపా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. మెడికల్ కాలేజీకి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే



కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు లక్ష్మీనరసింహస్వామికి కార్తీకమాసం ప్రత్యేక పూజా భిషేకాలు అలంకరణ..!





**బద్వేల్ మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలోని వల్లేర వారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామికి కార్తీక మాసం రెండవ శనివారం ప్రత్యేక పూజభిషేకాలను అంగరంగ వైభవంగా నిర్వహిం చారు, ప్రత్యేక పూల మాలతో స్వామి అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ కార్యక్రమాన్ని చేశారు, అలంకరణలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామిని భక్తులు కన్నుల పండుగ దర్శించుకున్నారు, కార్యక్రమం పట్ల ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు, ప్రతి వారం నిర్వహించే ఈ పవిత్రమైన పూజోత్సవాలను దర్శించు కోవడం వల్ల మెరుగైన జీవన వ్యవస్థ ఏర్పడుతుందని హాజరైన ప్రజలు పేర్కొన్నారు,వీడియో కాల్ ద్వారా దేశ విదేశాలలో ఉన్న నరసింహస్వామి భక్తులు కార్యక్రమాన్ని తిలకించి ఆనందించారు, కార్తీక మాసంలో లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం గండ,చీడ పీడ గ్రహ దోషాలు,పూర్వజన్మ పితృ శాపాలు, విముక్తి కలుగుతుందని,అలాగే కార్తీక మాసంలో శివ కేశవుల దర్శించుకోవడం వలన ఎన్నో జన్మల పుణ్య ఫలాలు అన్ని ఫలించి అనుకున్న పనులు సకాలంలో నెరవేరుతాయి అని వేదపండితులు తెలియజేశారు తదుపరి వచ్చిన భక్తులు తీర్థప్రసాదాలు అందించి,అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు,వల్లేర వారి పల్లె గ్రామానికి చెందిన రామనబోయిన. రమణయ్య ధర్మపత్ని సుబ్బరత్నమ్మ గార్లు ఆలయం వద్ద అన్నదాన కైంకర్యం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# నాడు అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణభాగం వల్లే నేటి ఆంధ్రప్రదేశ్ ..!

## ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య..

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** నాడు అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణభాగం వల్లే ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందనిఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఉదయం సిద్ధవటం రోడ్డు లోని అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన - ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ పరిటాల వెంకటసుబ్బయ్య, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సెక్రటరీ తల్లం సుధాకర్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు చాటకొండు వెంకటసుబ్బయ్య,మేధాహల్ భార్గవ్, సుభాష్, మురళి, సముద్రాల విజయ్ తో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, అనంతరం ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని క నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడుస్తూ వారికి ఆదర్శంగా నిరసా లన్నారు. కార్యక్రమంలో పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



# అమరుల త్యాగాలబాటలో ముందుకు సాగుదాం

## కడప ఉక్కు సాధనే లక్ష్యంగా పోరాడుదాం.

## -డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరణాల శివకుమార్.

కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : స్వాతంత్ర సమరయోధులు యువతకు స్ఫూర్తి ప్రదాతలు భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి అమరుల త్యాగాలబాటలో పయనిద్దామని కడప ఉక్కు సాధనే లక్ష్యంగా పోరాటాలు సాగిద్దామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ తెలిపారు. డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శనివారం నాడు కడప నగరంలో నిహార్ స్కిల్ డెవలప్మెంట్ నందు నిరుద్యోగులతో కలిసి డివైఎఫ్ఐ జెండాను జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ 1980 నవంబర్ 1 2 3 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలో లూథియానా గ్రామం నందు ఏర్పడింది అన్నారు.అందరికీ విద్యా అందరికీ ఉపాధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా పోరాడుతున్నది అన్నారు.నాటి నుండి నేటి వరకు నిరుద్యగుల పక్షాన నిలబడి ముందుకు సాగుతుందని అన్నారు. అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ చేయకుండా చిన్నతరహా పరిశ్రమలు మూతపడే విధానాలు తెచ్చి ఉద్యోగాలు పోయే విధంగా చేసి నిరుద్యోగాన్ని పెంచుతున్నాడు అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ అంబానీ,అదనికి దేశాన్ని దేశ సంపదను దోచిపెడుతున్నాడు అన్నారు.విభజన హామీలు లో ప్రధానమైన కడప ఉక్కు ను కేంద్రం పూర్తిగా విస్మరించింది అన్నారు.కడప ఉక్కు వస్తె ప్రత్యక్షంగా,పరోక్షంగా వేల మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు.తద్వారా




రాయలసీమ లో వలసలు తగ్గుతాయని అన్నారు.కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ప్రతి నిరుద్యోగికి ఏడాదికి 3000 భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిన హామీ అమలుకు నోచుకోలేదని అన్నారు.రాబోవు రోజులలో విభజన హామీల సాధన కోసం,కడప ఉక్కు సాధన కోసం,ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ల కోసం ఎన్నికల హామీల అమలు కోసం డ డివైఎఫ్ఐ గా పోరాటాలు సాగిస్తామని ఈ పోరాటంలో నిరుద్యోగ యువత పాల్గొనీ జయప్రదం

# ప్రతి గడపకు కోటి సంతకాల సేకరణ

## - 590 జీఓని రద్దు చేయాలి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సీపి అధిష్టానం మేరకు తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆ పార్టీ శ్రేణులు ప్రతి గడపకు తీసుకెళ్లి ప్రజల నుంచి సంతకాల సేకరణ నిర్వహించారు. శనివారం స్థానిక బండల ఉత్తన్న వీధిలో ప్రారంభమైన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వేంపల్లె మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సీనియర్ నేత రామచంద్రారెడ్డి, ప్రచార కమిటీ రాష్ట్రనేత నిసార్ బాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దురదృష్టకరం అన్నారు. దీంతో ఎంతో మంది పేద విద్యార్థులకు వైద్యవిద్య, పేద ప్రజలకు ఉచిత వైద్యం దూరం అవుతుందన్నారు. అలాగే గత వైకాపా పాలనలో రాష్ట్రాభివృద్ధి, రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారని, పేదల పక్షపాతిగా మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారన్నారు. అయితే టిడిపి కూటమి ప్రభుత్వం వీటికి విరుద్ధంగా ఆ మెడికల్ కాలేజీలను ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు పన్నిన పన్నాగం శోచనీయం అన్నారు. వీటిని ప్రైవేటీకరణకు సిఎం చంద్రబాబు 590 జీఓని జారీ చేశారన్నారు. వెంటనే ఆ జీఓని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు మణిగోపాల్ రెడ్డి, అంజీ, గణేష్, కమతం రాజా, సుధాకర్, నాగేంద్ర, బండల షకూర్, ముత్యాల బాబు, మోహన్ పవర్ పాల్గొన్నారు.

# కోటి సంతకాలతో కూటమిని నిలదీద్దాం!

## కూటమి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం - మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందాం!

**తొండూరు, మేజర్‌న్యూస్ :** మీ సంతకం మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, కోటి సంతకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 11 వ తారీకు ప్రజా ఉద్యమ కార్యక్రమానికి పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు ప్రజలందరూ భాగస్వాములు కావాలని తొండూరు మండల వైసీపీ నాయకుడు వైయస్ మధుసూదన్ రెడ్డి, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలకు తొండూరు మండల వైకాపా నాయకులు మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బారెడ్డి,వారి బ్రదర్స్ ముందుగా ఆయనకు ఘనస్వాగతం పలికి గజమాల దుశాల్వతో సత్కరించి కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం తొండూరు మండలం తేలూరు గ్రామంలో వైయస్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన వైసిపి సీనియర్ నాయకుడు బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి, బ్రదర్స్, మండల వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం మెడికల్ ప్రైవేటీకరణ చేస్తే కలిగేటువంటి నష్టాల గురించి వివరిస్తూ,కోటి సంతకాలతో కూటమిని నిలదీద్దాం అని, కూటమి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాదారణతో ప్రజా ఉద్యమానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వచ్చి కోటి సంతకాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చారన్నారు. వాటిని ప్రైవేటుపరం చేసేందుకు సీఎం చంద్రబాబు,



కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. దీని వల్ల పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరమవుతుందన్నారు. మెడికల్ కళాశాలలను రక్షించుకుంటేనే భవిష్యత్తులో పేదల పిల్లలు డాక్టర్లవుతారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యాన్ని భ్రష్టుపట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్లో పెట్టిన కారణంగా ఆ సేవలు నిలిచిపోయాయన్నారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే వైఎస్సార్ సీపీ లక్ష్యమన్నారు. మెడికల్ కళాశాలల పీపీపీని వ్యతిరేకించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి వి సుబ్బారెడ్డి వారి బ్రదర్స్ వారి సన్నిహితులు మండల వైకాపా నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మన మిత్ర సేవలపై అవగాహన

### ట్రిపుల్ ఐటీ ఏఓ డా.రవికుమార్




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా మన మిత్ర సేవలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ట్రిపుల్ ఐటీ ఏఓ డా.రవికుమార్ అన్నారు. శనివారం ఇడుపులపాయలో ఎన్ఎస్ఎస్ విధ్యార్ధులు ప్రతి ఇంటింటికీ వెళ్లి వీటి ఉపయోగం, ప్రయోజనాలను వివరించారు. మన మిత్ర ద్వారా దాదాపు 254 సేవలను పొందవచ్చని, అలాగే ఇంటి నుంచే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆస్తిపన్ను, విద్యుత్ బిల్లులు, హాల్ టికెట్ లు, ఫలితాలను ఫోన్ ద్వారా పొందే అవకాశం ఉందని డా.రవికుమార్ వెల్లడించారు. భువన్ టూడి ద్వారా రైతులకు సంబంధించిన సర్వే నెంబర్ లు, సరిహద్దులు, మీ భూమి పోర్టల్ ద్వారా భూ వివాదాలు, భూ హక్కులు, అడంగల్ తదితర వాటిపై సమాచారం తెలుసుకోవచ్చున్నారు. డిజిటల్ పేమెంట్, ఆన్లైన్ మోసాలు గురికాకుండా ప్రజలకు విద్యా వాలంటీర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అధికారులు డా.కోనప్ప, డా.రత్నకుమారి, డా.తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గం : నరేన్ రెడ్డి



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడం దుర్మార్గమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పి.నరేన్ రామాంజుల రెడ్డి మండిపడ్డారు.శనివారం మండలంలోని బయనపల్లిలో సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్,ఎంపిటిసి నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని వైద్య,విద్యా రంగాలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని తీవ్రంగా విమర్శించారు.ప్రైవేటీకరణ అమలు చేస్తే పేద,మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర నష్టానికి గురవుతారని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్, ఎంపిటిసి దుంప నాగిరెడ్డి,వైస్ ఎంపీపీ ఆర్.ఎస్.ఆర్. చిన్నా, మహిళా నాయకురాలు దాదిరెడ్డి భాగ్యమ్మ, హస్రత్,కిరణ్‌తో పాటు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వెంకయ్య నాయుడును కలిసిన బేడా బుడగ జంగం నాయకులు అంజి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఆర్అండ్‌బి. గెస్ట్ హౌస్ నందు బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పస్తం అంజి ఆధ్వర్యంలో కడపకు వచ్చిన మాజీ ఉప రాష్ట్ర పతి వర్యులు వెంకయ్య నాయుడును కలిసీ కడప కలెక్టర్ సమక్షంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా పస్తం అంజి మాట్లాడుతూ ఏపీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, గత వైసీపీ ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బేడా బుడగ జంగం వారికీ క్యాస్ట్ సరిటిఫికెట్స్ లేదని వేంటనే కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని గత రాష్ట్ర క్యాబినెట్‌లో తీర్మానించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం బేడా బుడగ జంగం కులము వారిని ఎస్సి జబితా లో చేర్చి ఎస్సి వర్గీకరణలో మాములను ఏ కేటగిరి క్రింద చేర్చి కేంద్రానికి నివేదిక ముఖ్యమంత్రి పంపించారు. తమరు సీనియర్ నాయకులు, మాజీ ఉప రాష్ట్రపతి గనుక మా సమస్యను ప్రధాన మంత్రి మోడీతో, రాష్ట్రపతితో మాట్లాడి జరగబోయే పార్లమెంటులో మా బేడా బుడగ జంగం కులాన్ని ఎస్ సి లుగా ఆమోధించి మాకు కులధ్రువీకరణ పత్రాలు వచ్చులాగున చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో కే.లక్ష్మయ్య వెంకటేష్ శ్రీను, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సినీ హబ్ వద్ద వెలువడిన శ్రీ కృష్ణదేవరాయ శిలా శాసనం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సినీ హబ్ వెనక ఓ ఇంటి నిర్మాణం కోసం త్రవ్వకాలు జరిపే సమయంలో శ్రీకృష్ణదేవరాయ శిలా శాసనం ఒకటి బయలు పడిందని భారత పురావస్తు పరిశోధన శాఖ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి శనివారం తెలిపారు. కొత్తగా నిర్మించే ఇంటి కోసం ప్రొద్దుటూరుకు చెందిన వెన్నపూస భరత్ రెడ్డి సూపర్వైజర్‌గా పని చేస్తుండడంతో ఈ శాసనం గురించి మునిరత్నం రెడ్డికి చెప్పారు. క్రీస్తు శకం 1523 జనవరి 24 శనివారం ఈ శిలా శాసనం వేయించారన్నారు. విశ్వవిజేత శ్రీకృష్ణ దేవరాయలు తిరుమలదేవి పుణ్యం కోసం కావులూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయం ప్రాకారం కోడి (ఆలయ శిఖరం) కట్టించారని వివరించారు. కావులూరు ప్రాంతంలోని తిప్పారెడ్డిపల్లి, గ్రామనపల్లి రెండు గ్రామాలకు నుంచి వచ్చే దొమ్మరి పన్నును దొమ్మరి రామచంద్రుడు తిరుమల రాయని కుమారుడు రాజులయ్య చెన్నకేశవ స్వామికి ఇచ్చారని తెలిపారు. అలాగే 24 దొమ్మరి కులాల పుణ్యం కోసం అమృతపల్ల దశమి పుణ్యకాలమందు సేవలందించేందుకు చెన్నకేశవదేవునికి 15 రూకలను రాజులయ్య బహుకరించినట్లు నమోదు చేయబడిందని డైరెక్టర్ వెల్లడించారు.

## అమరజీవికి ఘన నివాళులు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, కౌన్సిలర్ కోడి రమణ, చంద్రమౌళి,లుఅన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని శనివారం పులివెందుల పట్టణంలోని పూల అంగళ్ళ సర్కిల్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులపాటు నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలర్పించిన మహనీయుడు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, నీలవర్ధన్ రెడ్డి, కృష్ణమూర్తి, హరి, మస్తాన్ వలి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కాశి బుగ్గలో విషాద సంఘటనపై డాక్టర్ కోలా ప్రసాద్ దిగ్భ్రాంతి

### మరణించిన వారికి ప్రభుత్వం 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి
### దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గలో జరిగిన విషాద సంఘటన పై దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోల ప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గలో విజయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విషాద ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోవడం, 25 మందికి పైగా గాయపడడం చాలా బాధాకరమన్నారు. మరణించిన వారికి ప్రభుత్వం ఒక కుటుంబానికి 50లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. క్షతగాత్రులను ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి వారిని ఆదుకోవాలని అన్నారు. ఇలాంటి ఘటనలు జరగడం చాలా దురదృష్టకరమన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న అన్నారు.

## కొండపేట బ్రిడ్జిపై వీధి దీపాల కై స్థంబాలు ఏర్పాటు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెన్నూరు కొండపేట బ్రిడ్జిపై వీధి దీపాల ఏర్పాటు కై బ్రిడ్జిపై ఇనుప స్థంబాల ఏర్పాటు కార్యక్రమాన్ని బయనపల్లి సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్ ,చెన్నూరు సర్పంచ్ వెంకట సుబ్బయ్య (కళ్యాణ్) సంయుక్తంగా చేపట్టారు.వీధి దీపాలు లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ చర్యకు శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు.దీపాల ఏర్పాటు పూర్తయ్యాక రెండు గ్రామాల ప్రజలకు రాత్రి పూట రాకపోకలు సులభతరం కానున్నాయన్నారు. బ్రిడ్జిపై నూతన వీధి దీపాల ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌లకు,ఎంపిటిసికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముదిరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ వ్యాఖ్యలు హాస్యాస్పదం

## కాంగ్రెస్ నేత డా.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదం అని కాంగ్రెస్ రాష్ట్రనేత డా.తులసిరెడ్డి అన్నారు. శత్రువుల ఇళ్లలోకి చొరబడి కొడతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అక్రమ వలసదారుల పేరుతో కొన్ని వందల మంది భారతీయులను అమెరికా ప్రభుత్వం చేతులకు సంకెళ్ళు వేసి, కాళ్లకు గొలుసులు కట్టి సైనిక విమానంలో 24 గంటల పాటు పశువుల కంటే హీనంగా రవాణా చేసినప్పుడు ఈ ప్రగల్భాలు ఏమయ్యాయని తులసిరెడ్డి ప్రశ్నించారు. మెక్సికో, కొలంబియా దేశాలు నిరసన తెలిపాయని, కొన్ని దేశాలు తమ విమానాలు పంపించి తమ దేశ పౌరులను గౌరవప్రదంగా తీసుకువచ్చాయని తెలిపారు. కానీ మోడీ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి నిరసన కూడా తెలియజేయ లేదన్నారు. ఇప్పుడు మాత్రం ఉత్తర కూమార ప్రగల్భాలు పలకడం సిగ్గు చేటన్నారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి మిత్ర దేశమైన రష్యా నుంచి చమురు దిగుమతి నిలుపుదలను మోడీ ప్రభుత్వం చేసిందన్నారు. ఇంతకంటే పిరికి పంద చర్య మరొకటి ఉంటుందా? అన్నారు. నెహ్రూ, పటేల్ మధ్య విభేదాలు ఉన్నట్లు మోడీ పదేపదే మాట్లాడడం శోచనీయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నెహ్రూని ప్రధాని చేసిందని, పటేల్‌ని ఉపప్రధాని, హోంమంత్రి చేసిందన్నారు. అయితే మోడీ గురువైన అద్వానీకి పంగనామం పెట్టలేదా? ప్రధాని, రాష్ట్రపతి పదవి ఎందుకు ఇవ్వలేదో తెలపాలని కోరారు. జమ్ము, కాశ్మీర్ విషయంలో నెహ్రూ, పటేల్ దార్శనికతతో అవి భారత్ లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు మహాత్మాగాంధీ, ఇందిరా, రాజీవ్ దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమత్వం కోసం ఆత్మబలిదానం చేశారన్నారు. అలాగే స్వాతంత్ర్య ఉద్యమానికి బిజెపికి సంబంధమే లేదన్నారు.

# మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణలో భాగంగా కోటి సంతకాల సేకరణ



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాలమండల పరిధిలోని రామన్నోతలపల్లె గ్రామంలో శనివారం వైకాపా నాయకులు రాష్ట్రంలో వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వ వైద్య కళాశాలలో పిపిపి పద్ధతిలో ప్రజలకు వైద్యసేవలు అందించాలని నిర్ణయించారు. ఇలా ఏర్పాటు చేసినట్లైతే రాష్ట్రంలో పేదలకు ఉచిత వైద్యం అందడం కష్టమవుతుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈకోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని వైకాపా నాయకులు, కార్యకర్తలను ఆదేశించారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో అంబకపల్లి బాబు,విద్యానంద్ రెడ్డి,గంగిరెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి,శ్రీనువాసులు రెడ్డి,వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ అనేది పేద విద్యార్థులకు అన్యాయం చేయడమే

## మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**బ్రహ్మంగారి మఠం. మేజర్‌న్యూస్:** వైద్య కళాశాలలు ప్రైవేట్ పరం చేయకూడదని శనివారం బ్రహ్మంగారిమఠంలోని యోగి వేమారెడ్డి అన్నదాన సత్రం నందు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు సైతం వైద్య విద్యను అందించాలన్న ధ్యేయంతో ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారన్నారు. ఇందులో ఐదు కాలేజీలు ప్రారంభోత్సవం కాగా మిగిలిన కాలేజీలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. నిర్మించిన కళాశాలను వైద్య విద్యార్థులకు అందుబాటులోకి తేకుండా ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేసేందుకు పూనుకున్నదని ఆయన విమర్శించారు. దీన్ని మా ప్రభుత్వం ఖండిస్తూ కోటి సంతకాల కార్యక్రమానికి పూనుకోవడం జరిగిందని ఆయన వివరించారు. ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఖండిస్తూ,ఎట్టి పరిస్థితుల్లోనూ వైద్య కళాశాలలు ప్రవేట్ పరం చేస్తే తాము ఎంతటికైనా పోరాటం చేసి వాటిని అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి మండల అధ్యక్షుడు మేకల రత్న కుమార్ యాదవ్,మాజీ సొసైటీ అధ్యక్షుడు నేలటూరి సుబ్బారెడ్డి, ముడుమాల సర్పంచ్ గురివిరెడ్డి,తోట్లపల్లి సర్పంచ్ లక్ష్మీదేవి,ఎంపీటీసీ మనోహరాచారి, మాజీ ఎంపీటీసీ గాజుల రామయ్య, ఉమాపతి,భాస్కర్ రెడ్డి , బద్దెల శ్యామ్ సుందర్ రెడ్డి, ఎత్తవు సుబ్బారెడ్డి , తిప్పన నాగార్జున నాయుడు, లెక్కల రమణారెడ్డి, భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, పసుపులేటి వెంకటేష్ ,సోమిరెడ్డి పల్లె గురుమూర్తి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం నుంచి కిందపడి వ్యక్తికి తీవ్ర గాయాలు



**పులివెందుల క్రైమ్, మేనేజర్‌న్యూస్ :** పులివెందుల పార్నపల్లి రోడ్డులో ద్విచక్ర వాహనం నుంచి క్రిందపడి వ్యక్తికి తీవ్ర గాయాలు జరిగిన సంఘటన శనివారం సాయంకాల సమయాన చోటు చేసుకోవడం జరిగింది. వివరాలకెళితే స్థానికుల సమాచారం మేరకు బ్రాహ్మణ పల్లె గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగిందని గాయపడిన వ్యక్తిని వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సిందని స్థానికులు తెలిపారు.

# అక్కుల గారి పల్లిలోబయో ఇన్పుట్స్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోనిలింగాల మండలంలోని అక్కుల గారి పల్లిలో ఉదయ కృష్ణారెడ్డి అనే రైతు యొక్క ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం బిర్‌సి సెంటర్( బయో ఇన్పుట్స్ రిసోర్స్ సెంటర్) ను ప్రారంభోత్సవం చేయడానికి కడప జిల్లా అడిషనల్ డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ వసంత కుమారి, మరియు ఎన్ఎఫ్ఏ శ్రీనాథ్ రెడ్డి ప్రారంభోత్సవం చేయడానికిరావడం జరిగింది. ఈ ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం గురించి వారు మాట్లాడుతూ ఇక్కడఅన్ని రకాల పంటలకు కావలసిన న్యాచరల్ ఎరువులు, కషాయాలు, ద్రావణాలు, ఘన ద్రవ జీవామృతాలు, పంచగవ్య, మొక్కల ఎదుగుదలకు కావలసిన లిక్విడ్స్ లభించును. కాబట్టి రైతులందరూ ఈ షాపును ఆశ్రయించి తమ పంటల ఎదుగుదలకు, దిగుబడికి,అభివృద్ధికి కావలసిన బయో ఇన్పుట్స్ తక్కువ ధరకు తీసుకొని వెళ్లి పెట్టుబడిని తగ్గించుకో వలసిందిగా తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయఐ సి ఆర్ పి సిబ్బంది, మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి,ప్రకృతి వ్యవసాయ రైతులు, గ్రామ సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి, ఉత్తమ రైతులు రమణారెడ్డి, నారాయణరెడ్డి,మండల ఇన్చార్జి జయ నాయక్, మోడల్ మేకర్ యామినీ లత, ఐసిఆర్ పి లు పాల్గొన్నారు.

# ఆర్డీవో ఆధ్వర్యంలోఆర్టిసి డిపో ముందు ఉన్న షాప్ యజమానులతో ముఖాముఖి



**బద్వేల్,మేజర్‌న్యూస్ :** బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో ఆర్టిసి డిపో ముందు ఉన్న షాప్ యజమానులతో శనివారం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, బద్వేల్ నందు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ డిపో ముందున్న షాపు యజమానులతో రెవిన్యూ డివిజనల్ అధికారి, బద్వేల్ ఏ.చంద్రమోహన్ , షాపుల పరిస్థితిపై షాపు యజమానులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించే విషయమై సమావేశం నిర్వహించడం జరిగింది ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపవరం తహసిల్దార్ త్రిభువన్ రెడ్డి గారు, బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి , బద్వేల్ అర్బన్ మరియు రూరల్ సీఐలు లింగప్ప మరియు కృష్ణయ్య మరియు ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు..

# వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్యలపై అవగాహన కార్యక్రమం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందుగల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ట్రాఫిక్ సిఐ రాజగోపాల్ యాదవ్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రొద్దుటూరులో ప్రధానంగా యువత డ్రైవింగ్ లైసెన్స్ కూడా తీసుకోకుండా వాహనాలను సరిగా నడపకపోవడం, త్రిబుల్ రైడింగ్ రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం జరుగుతుందని, దాని వల్ల ఏర్పడే ప్రాణ నష్టము గురించి ఆయన వివరంగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ అర్కటవేముల హరినారాయణ మాట్లాడుతూ ఈ మధ్యనే బస్సు తగపడి పోయినటువంటి ఘటన చూస్తే వాహనాన్ని డ్రంక్ అండ్ డ్రైవ్ తో బైక్ నడిపి తనతో పాటు బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు కూడా మరణానికి కారణమైన సంఘటనలు మనం చూస్తున్నామని, కావున వాహనాలను నడిపేటప్పుడు జాగ్రత్తగా ట్రాఫిక్ రూల్స్ అనుసరించి ప్రయాణించడం వల్ల మనతోపాటు మనతో తోటి ప్రయాణికులకు కూడా మనము భద్రత కల్పించిన వాళ్ళం అవుతాం అని తెలియజేశారు. కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ ఏ విధంగా అయితే ఇంటి వద్ద నుంచి భద్రంగా బయటికి




వచ్చాము అంతే భద్రతగా మనం ఇల్లును చేరేది దృష్టిలో పెట్టుకొని మనం వాహనాలు నడపాలని వేగము యొక్క పరిమితి తెలుసుకొని ఆయా ప్రదేశాల్లో మనం వాహనాలను నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శారద భవాని, ఎన్సిసి ఇన్స్ట్రక్టర్ దావీద్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,.

# 6నెలల సమయంలో 107 మందికిపైన కేసులు నమోదు

## అర్బన్ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఆరు నెలల సమయంలో మద్యం సేవించి మోటారు వాహనాలు నడిపిన 107 మంది పై కేసులు నమోదు చేసినట్టు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి ప్రజా శాంతికి భంగం కలిగించే 162 మందిపై కూడా కేసులు నమోదు చేసి కోర్టు లో హాజరు పరిచినట్లు తెలిపారు. కావున మద్యం సేవించి మోటారు వాహనాలు నడపిన వారికి మరియు ఎదురుగా వస్తున్న వాహనదారులకు కూడా ప్రమాదమని తెలిపారు. ఇన్స్పెక్టర్ రమణారెడ్డి తెలిపారు.